

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

మంగళవారం 16-7-2024 పేజీలు 7

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


## భక్తులుకు కనువిందు చేస్తున్న జగన్నాధుడు

-శ్రీరామ అవతారంలో దర్శనం

-భక్త కోటి పరవశము సందడిగా జరుగుతున్న ఉత్సవము





**విశాఖపట్నం, జూలై 15, మేజర్‌న్యూస్:** లోకానికి వెలుగులు ప్రసాదించే ఆ జగన్నాథ స్వామి తన దివ్య అవతారాల తో భక్తులుకు కనువిందు చేస్తున్నారు. ఇక అవతారాల్లో భాగంగా సోమవారం శ్రీరామ అవతారంలో జగన్నాథ స్వామి ని దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు పరవశించి పోయారు. దక్షిణ నియోజకవర్గం పరిధి 35 వార్డు టర్నర్ సత్రం కళ్యాణ మండపంలో జరుగుతున్న శ్రీ జగ న్నాథ స్వామి వారి రథయాత్రలో భాగంగా శ్రీ స్వామి వారు శ్రీరామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామునుండే స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు దీరారు. సాలిపేట వరకు క్యూ లైన్లు చేరుకున్నాయి. ఆదివారం కావడంతో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. విజయనగరం జిల్లా రామ తీర్థం దేవస్థానం అధికారులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం ఫెస్టివల్ ఆఫీసర్, దేవదాయశాఖ సహాయ కమీషనర్ కె.శిరీష, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.రాజగోపాల్ రెడ్డిల పర్యవేక్షణలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.శ్రీ ఎంబరుమన్నార్ స్వామి, కోదండరామ స్వామి దేవస్థానంల ఈఓ నీలిమ, శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానం ఈఓ కె.గాయత్రి, శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానం ఈఓ రమాబాయిలు రథోత్సవంలో పాల్గొని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు.

## మిథిలాపూరి కాలనీలో అనధికారిక నిర్మాణలు

-పక్క ఇంటిపైకి స్లాబ్‌లు నిర్మాణం -నర్సింగ్ భవనం కోసం ప్లాన్ అనుమతి -కమర్షియల్‌గా నిర్మాణం..సబ్ సెల్లార్ నిర్మాణం -వుడా కాలనీ ఆపోలో క్లినిక్ పక్కనే భవనం -ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం





**విశాఖపట్నం, జూలై 15, మేజర్‌న్యూస్:** మధురవాడ జోన్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమల చిట్టా ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఈ జోన్‌లో ఎక్కడ చూసిన నిబంధనలకు విరుద్ధంగానే నిర్మాణలు జరుగుతున్నాయి. ప్లాన్ అనుమతి ఒక నిర్మాణానికి పొందితే ,నిర్మాణం మరోవిధంగా చేస్తున్నారు. తక్కువ స్థలాలలో టిడిఆర్ ద్వారా బహుళంతస్తులకు నిర్మాణలకు అనుమతులు పొందుతున్నారు. నిర్మాణం మాత్రము అనుమతి పొందిన ఏరియా కన్న అధికంగా నిర్మాణం చేస్తున్నారు. పునాధుల స్థాయిలో ఇలాంటి నిర్మాణలను నియంత్రించాల్సిన మధురవాడ జోన్ టౌన్ ప్లానింగ్ విభాగం అటువైపు కన్నెత్తి చూడటం లేదు. నిర్మాణం పూర్తి అయిన తర్వాత పిర్యాదులు వస్తే మీము ఏమి చేయాలేమని చేతులెత్తిస్తున్నారు. మిధిలాపూరి కాలనీ ఏ ప్రాంతం చూసిన ఇలాంటి ఆక్రమణలే, అనధికారిక కట్టడలే దర్శమిస్తున్నాయి. సోమవారం నాడు మిధిలాపూరి కాలనీలో తొమ్మిది నిర్మాణలపై చీఫ్ సిటీ ప్లానర్‌కు పిర్యాదు చేశారు. మిధిలాపూరి కాలనీలో సుమారు తొమ్మిది భవనలపై ఫిర్యాదు చేశారు. చీఫ్ సిటీప్లానర్ పిర్యాదు పరిశీలించి చర్యలు తీసుకుంటమని వారికి హామి ఇచ్చారు.



ఆపోలో క్లినిక్ పక్కనే అనధికారిక నిర్మాణం



మిధిలాపూరి కాలనీ వుడా లేఅవుట్ దగ్గర ఆపోలో క్లినిక్ అనుకొని నిర్మిస్తున్న భవనం పూర్తిగా నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్నారు. స్టిల్ట్‌కు అనుమతి పొంది సబ్ సెల్లర్ నిర్మించారు. పార్కింగ్ కోసం నిర్మించిన ఈ భవనం సబ్ సెల్లార్ నిర్మాణం స్లాబ్ పక్క ఇంటిని అనుకొని వేసారు. పక్క ఇంటి మిగతా 2లో

## పేద ప్రజల ఆకలి తీర్చడమే అన్న క్యాంటీన్ల లక్ష్యం

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



2 లో

## ప్రజాఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత

-ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్ధ్య వారోత్సవాలు విజయవంతం -జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్



**పార్వతీపురం, జూలై 15, మేజర్‌న్యూస్:** ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్య వారోత్సవాలు విజయవంతం అవుతాయని జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జూలై 16వ తేదీనుండి ఆగష్టు 2వ తేదీవరకు నిర్వహించనున్న పారిశుద్య వారోత్సవాలు కార్యక్రమం ఏర్పాట్లు, సన్నద్ధతపై అధికారులతో సోమవారం కలెక్టరు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టరు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతానకి అధికారుల సమన్వయంతో పాటు ప్రజల భాగస్వామ్యం అవసరమని గుర్తుతెరిగి ముందుకు పోవాలన్నారు. 16వ తేదీన ప్రారంభం కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని మిగతా 2లో

## ఎవర్నీ వదిలేది లేదు!

-తన వ్యక్తిత్వ హననంపై రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఆగ్రహం -వ్యవస్థలన్నిటికీ ఫిర్యాదులిస్తామని హెచ్చరిక -చానెళ్లలో తనపై వచ్చిన వార్తల వెనుక కుట్ర ఉందంటూ ఆరోపణ



**విశాఖపట్నం, జూలై 15, మేజర్‌న్యూస్:** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రయత్నిస్తున్న తన వ్యక్తిత్వ హననానికి పాల్పడిన వారిని వదిలి పెట్టేది లేదని రాజ్యసభ సభ్యులు, వైసీపీ అగ్రనేత విజయసాయిరెడ్డి హెచ్చరించారు. సాక్ష్యాత్తూ ఒక ఆదివాసీ మహిళే సాయిరెడ్డి తన తండ్రిలాంటివారని ప్రకటించారని, ఆమె వ్యక్తిత్వాన్ని దెబ్బకొట్టేలా వ్యవహరించి, కొన్ని చానెళ్లు బజారు కీడ్చాయని, అందుకు వ్యవస్థలన్నింటికీ ఫిర్యాదిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ మిగతా 2లో

## ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ చేస్తా

- సమస్యలు పరిష్కరించి ప్రగతిని సాధించాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, జూలై 15, మేజర్‌న్యూస్:** జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను తక్షణమే అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో కొన్ని చోట్ల తాగునీరు, మురుగునీటి సమస్య ఉందని తమ దృష్టికి వచ్చిందన్నారు. వాటిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డీడీ, సోషల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. నిత్యావసర సరుకులను సకాలంలో విడిపించి, మండల స్థాయి నిల్వ కేంద్రాల్లో ఉంచాలని, రిజిస్టర్ ప్రకారం అన్ని సక్రమంగా ఉన్నదీ లేనిదీ పరిశీలించి పంపిణీ చేయాలని జిల్లా సరఫరా అధికారిని కలెక్టర్ ఆదేశించారు. కారుణ్య నియామకాల కొరకు సుమారు 80 వరకు దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని భర్తీ చేసేందుకు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను నిర్దిష్ట పట్టిక ద్వారా తెలియజేయాలన్నారు. ఇప్పటికే వివరాలు సమర్పించిన అధికారులు మినహా మిగిలిన శాఖాధిపతులు తక్షణమే మిగతా 2లో

## ప్రతి సమస్యకు వారం రోజుల్లోగా పరిష్కారం చూపాలి

-23 నుంచి 27 వరకు ఆధార్ అప్‌డేషన్‌పై ప్రత్యేక శిబిరాలు -జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు




**విజయనగరం బ్యూరో, జూలై 15, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అందే వినతులను ఆయా ప్రభుత్వ శాఖలు వారంరోజుల్లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ జిల్లా అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో పరిష్కరించదగిన వినతులను అక్కడే పరిష్కరించాలని జిల్లా కేంద్రం వరకు వచ్చే పరిస్థితి కల్పించవద్దన్నారు. జిల్లాలో ప్రజా వినతుల పరిష్కారంపై కలెక్టర్ మండల, జిల్లా స్థాయి అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్, జె.సి. తదితరులు వినతులు స్వీకరించారు. జిల్లాలో ఏ మండలంలోనూ అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్న మాటే మిగతా 2లో

## స్థల వివాదం నేపథ్యంలో ఒకరి హత్య

గాజువాక జగ్గు జంక్షన్‌లో దారుణం



**గాజువాక, జూలై 15, మేజర్‌న్యూస్:** విశాఖ మహా నగరంలో మరో దా రుణ హత్య జరిగింది. స్థల వివా దం నేపథ్యంలో మాజీ సిపాయిని ఇద్దరు వ్యక్తులు కత్తులతో పొడిచి చంపేసిన సంఘటన సోమవారం సాయంత్రం గాజువాక పోలీ స్ స్టేషన్ పరిధిలోని జగ్గు జంక్షన్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్ణవానిపాలెంనకు చెందిన వేమిరెడ్డి అప్పలనాయుడు (45)కు, అదే ప్రాంతానికి చెందిన బంకా రాము, బంకా అశోక్ (రాము సోదరుడి కుమారుడు అశోక్) మధ్య పాత తగాదాలున్నాయి. ఓ స్థలాన్ని విక్రయించగా అందుకు సంబంధించి అప్పలనాయుడు రిజిస్ట్రేషన్ చేయించడం లేదు. కనీసం డబ్బులు తిరిగిచ్చేయాలని అడుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ విషయమై ఇప్పటికే కోర్టులో లావాదేవీలు నడుస్తున్నాయి. విసుగు చెందిన బాధితులు సోమవారం సాయంత్రం కర్ణవానిపాలెం-జగ్గు జంక్షన్ సమీపంలో అప్పలనాయుడు దివ్యాంగుల ద్విచక్ర వాహనంపై వస్తుండగా దారి కాచి హత్య మిగతా 2లో

## కేంద్రం ఇచ్చిన నిధులు ఏ ఖాతాలోకి మళ్లించారో!

- అందుకే మళ్లీ ఇచ్చేందుకు లెక్కలు తేలడం లేదు

-సీఎం చంద్రబాబు పదేపదే కోరినా విడుదల చేయలేని స్థితి వైసీపీ తెచ్చింది - కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**విశాఖపట్నం, జూలై 15, మేజర్‌న్యూస్:** గత ఐదు సంవత్సరాలలో కేంద్రం ఇచ్చినటువంటి నిధులు ఖర్చు చేయకపోగా, అసలు ఏ ఖాతాలోకి ఆ నిధులను మళ్ళించారో కూడా కేంద్రానికి సమాచారం ఇవ్వలేదని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. సోమవారం ఆయన విశాఖ బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర నిధులు ఏ అకౌంట్‌లో ఉన్నాయో ఆ వివరాలు అందిస్తే గాని మళ్ళీ నిధులు విడుదల చెయ్యని స్థితి వైకాపా తెచ్చిందన్నారు. అందుకే నిధులు ఇవ్వడానికి ఇబ్బంది వస్తోందని కేంద్ర అధికారులు చెప్తున్నారని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నారు. ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి గత నెల నాలుగు ఐదు తేదీల్లో ఢిల్లీ వచ్చినటువంటి సందర్భంలో ప్రధాన మంత్రిని 9 మంది కేంద్ర మంత్రులని నీతియోగ చైర్మన్ ని 16 ఫైనాన్స్ కమిషన్ను అందరిని మిగతా 2లో



## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు చేపట్టండి

జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం జూలై 15, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధిలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ తోపాటు అతిసార వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక
## అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, జూలై 15, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలపై అధికారులు అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి కలెక్టరేట్ కు వచ్చిన ప్రజలు అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని కలెక్టర్ అన్నారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రతి అర్జీని అధికారులు మిగతా 2లో



## ప్రపంచంలోనే ఉన్నత వైద్య విద్యా సంస్థగా కేజీహెచ్

- సేవా దృక్పథంతో వైద్యులు పనిచేయాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యప్రసాద్



**విశాఖపట్నం, జూలై 15, మేజర్‌న్యూస్:** సమాజంలో అన్ని వృత్తుల కంటే వైద్య వృత్తి చాలా గొప్పదని, అటువంటి వృత్తిని సేవా దృక్పథంతో పనిచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై.సత్య ప్రసాద్ వైద్యులకు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం కె.జీ.హెచ్ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రమాణం స్వీకారం అనంతరం తనది ఇది రెండో పర్యటన అని అన్నారు. తొలుత తిరుపతి పర్యటించామన్నారు. అక్కడ పలు ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించానని, ప్రస్తుతం విశాఖ పర్యటనలో భాగంగా కేజీహెచ్ ఆసుపత్రిని సందర్శించి, పరిశీలించడం జరిగిందన్నారు. 179 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన కేజీహెచ్ ప్రపంచానికే ఆదర్శమయ్యేలా తీర్చిదిద్దాలని, ఆ దిశగా అందరూ సమిష్టి కృషి చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గ్రామ స్థాయిలో విలేజ్ హెల్త్ క్లినిక్స్, పిహెచ్సీలు, సీహెచ్సీలు,యుహెచ్సీలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ప్రజలకు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రైవేట్ ఆసుపత్రుల వైపు మొగ్గుచూపుతున్నారని, ఆ భావన మిగతా 2లో




# మిథిలాపూరి కాలనీలో అనధికారిక నిర్మాణలు

(మొదటి పేజీ తరువాయి)

యజమాని వుడా కాలనీకి అధ్యక్షుడుగా ఉన్న ఆ స్థాయిలో వ్యక్తి ఫిర్యాదు చేసిన జోన్.2 టౌన్ ప్లానింగ్ విభాగం పట్టించుకోలేదు. చివరికి చిన్న పెచ్చులు వుడా దీసి చేతులు దులుపేసుకున్నారు. వయోభారంతో ఉన్న కాలనీ అధ్యక్షుడు టౌన్ ప్లానింగ్ చూట్టు తిరగాలేక అనధికారిక భారం మోస్తున్నాడు. ఈ భవనం ప్లాన్ టిడిఆర్ ద్వారా అనుమతులు పొందారు. టిడిఆర్ ద్వారా అనుమతులు పొందితే నిబంధనలకు అనుగుణంగానే నిర్మాణం చేయాలని నిబంధనలు చెపుతున్నాయి.అయితే ఈ భవనం నిర్మాణంలో పాటించలేదని టౌన్ ప్లానింగ్ అధికారులు చెపుతున్నాయి.

ఇప్పటికే నోటీసు ఇచ్చామని ప్లానింగ్ సెక్రటరీ చెప్పడం విశేషం. కేవలం నోటీసులు ఇచ్చి వారికి మద్దతు తెలుపుతున్నారు. ఇలాంటి భవనాలు మిథిలాపూరి కాలనీలో చాల ఉన్నాయి.

**ఇదే రహదారిలో రివిధా పార్మసీ భవనంపై అనధికారిక షెడ్**

మిథిలాపూరి కాలనీ ఇదే రహదారిలో ఉన్న రివిధా పార్మసీ భవనంపై ఇటీవల కాలంలో అనధికారికంగా షెడ్ నిర్మించారు. ఈ షెడ్‌కు అనుమతి లేదని సోమవారం చీఫ్ సిటీ ప్లానర్‌కు పిర్యాదు చేశారు. షెడ్ నిర్మాణానికి ప్లాన్ అనుమతి లేకుండనే నిర్మాణం చేసారని, ఇందుకు సంబంధించి ముడుపు చేతులు మారయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ భవనంపై అనధికారిక షెడ్ వేసిన స్థానిక ప్లానింగ్ సెక్రటరీగాని, స్థానిక బిల్డింగ్ ఇనస్పెక్టర్‌గాని పట్టించుకోలేదు. చివరికి అసిస్టెంట్ సిటీ ప్లానర్ వరకు ఫిర్యాదు వెళ్లిన పట్టించుకోలేదు. కేవలం నోటీసు ఇచ్చి చేతులు దులుపేసుకున్నారు.

**చీఫ్ సిటీ ప్లానర్‌కు పిర్యాదు**

మిథిలాపూరి కాలనీలో జరుగుతున్న నిర్మాణలపై సోమవారం నాడు చీఫ్ సిటీ ప్లానర్ సురేష్‌కు మధురవాడ స్థానికుడు సునీల్ ఫిర్యాదు చేసారు. ఫిర్యాదులో తొమ్మిది భవనాలలో అనధికారకంగా నిర్మించారని పేర్కొన్నారు. భవనాల ఫోటోలతో వివరాలను అందజేశారు.

# ప్రజాఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

ఇంటింటికి కరపత్రాల పంపిణీ చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, ప్రతిరోజు సాయంత్రం ఆరోజు చేపట్టిన కార్యక్రమవివరాలను ఫోటోలతో పాటుగా పంపించాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, భోజనం చేయుటకు ముందు చేతులు పరిశుభ్రతపై ప్రజలకు, విద్యార్థులకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు, ఉపాధి హామీ పథకం సంఘ సభ్యులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలలలో జంగిల్ క్లియరెన్స్, పారిశుద్ధ్యం, మంచినీటి వనరుల నిర్వహణ కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో, పాఠశాలలు, కార్యాలయాలలో జంగిల్ క్లియర్ చేసేటప్పుడు విష సర్పాల పట్ల సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రాథమిక చికిత్స కిట్ సిద్దంగా ఉంచుకోవాలని తెలిపారు. గ్రామాల్లో మురుగునీరు నిల్వల గుంతలను పూడ్చుటకు ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానించుకొని పనిచేయాలన్నారు. ఫాగింగ్ మిషను సిద్ధంచేసుకోవాలని, ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకులను శు భ్రపరచాలని, మంచినీటి నాణ్యత పరీక్షించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. డ్రై డే, ఇంటిలోపల చేపట్టే దోమల లార్వా నివారణ, నీటి నిల్వలను పారబోయుట వంటి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యులనుచేయాలన్నారు. ఎక్కడైనా డయేరియా ఉన్నట్లు గుర్తిస్తే మంచినీటివనరులు కలుషితమైతే, ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేసి మంచినీటి సరఫరా చేయాలన్నారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య వారోత్సవాల నిర్వహణలో పంచాయతీలకు గ్రేడింగ్ ఇవ్వడం జరుగుతుందని, చక్కని ఫలితాలు సాధించిన పంచాయతీని గుర్తించి స్వాంతంత్ర్యదినోత్సవ సందర్భంగా అవార్డుకు సిఫార్సు చేస్తామని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎవర్నీ వదిలేది లేదు!

(మొదటి పేజీ తరువాయి)

జూపూడి ప్రభాకర్‌తో కలిసి విజయసాయి విశాఖలోని ఓ హోటల్‌లో సోమవారం మీడియాతో మాట్లాడారు. ఆదివాసీ మహిళతో సంబంధమంటూ నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారం చేసినందుకు తాను పార్లమెంట్‌లో ప్రివిలెజ్‌మోషన్, ప్రైవేట్ బిల్లు, పరువు నష్టం దావా, కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్, ఎస్టీ కమిషన్, ఎడిటర్స్ గిల్డ్, పీసీఐకి ఫిర్యాదిస్తామని, కేంద్ర గిరిజన మంత్రికి, మహిళా సంఘాలతో కలిసి ఓ ప్రభుత్వ అధికారిణికి జరిగిన అన్యాయంపై, నిరాధార ఆరోపణలపై ఫిర్యాదిస్తామని స్పష్టం చేశారు. కొన్ని చానెళ్లు కనీస వివరణ కూడా తీసుకోకుండా, స్థాయి, వయస్సు ఆలోచించకుండా అభూత కల్పనలతో వార్తల్ని వండివార్చారని అలాంటి వారందరిపైనా చర్యలు చేపడతానని విజయసాయి హెచ్చరించారు.

**పార్లమెంట్ దృష్టికి తీసుకెళతా**

సాయిరెడ్డి తనకు తండ్రిలాంటి వారని సదరు మహిళా అధికారి స్వయంగా చెప్పినా ఒక వర్గం మీడియా తనను ట్రోల్ చేయడం అపలేదని విజయసాయి మండిపడ్డారు. తన వివరణ కోరకుండానే నిస్సిగ్గుగా, టీడీపీతో కుమ్మక్కయి నిరాధార కథనాలు ప్రచారం చేస్తున్న ఏబీఎన్ రాధాకృష్ణ, టీవీ%-%5 బీఆర్ నాయుడు, సాంబ, మహా న్యూస్ వంశీకృష్ణపై పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఓ టీడీపీ గూండా, మరో మహిళతో కలిసి ద్విచక్ర వాహనంపై ఆదివారం తనంటికి వచ్చినట్టు గుర్తించామని, తనను ఎన్నో మాటలన్నారని, ఆయనకు నిజంగా దమ్ముంటే తనెదురుగా రావాలని, వచ్చినవారెక్కడున్నారో చెబితే తానే ధైర్యంగా వెళ్లి సమాధానం చెబుతానని విజయసాయి పేర్కొన్నారు. ఒక సామాజిక వర్గానికి చెందిన వారంతా వైసీపీ నేతల్ని బెదిరిస్తున్నారని, కూటమి రాక్షస పాలనను ప్రజలంతా గమనిస్తున్నారని, తాటాకు చప్పుళ్లకు తాను భయపడే వాడిని కాదని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. ఒక మహిళా అధికారితో సంబంధం ఉందంటూ వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిరచారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా భయపడే ప్రసక్తేలేదన్నారు. ఐదేళ్ల తర్వాత లేదా మధ్యంతర ఎన్నికలు వచ్చినా వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తాము వచ్చాక తోక ఆడిరచే వారి తోకల్ని కత్తిరిస్తామని హెచ్చరించారు. 'నా ప్రతిష్టను దెబ్బతీసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలను. ఒక ఆదివాసీ మహిళా అధికారిని అవమానించారు. ఆమెతో నాకు సంబంధం అంటగట్టారు. ఆమెకు ద్రోహం చేశానంటూ ఎలాంటి ఆధారాలు లేని కథనాలు ప్రసారం చేశారు. అసత్య కథనాలు ప్రసారం చేసిన వారితో క్షమాపణలు చెప్పిస్తా..చిన్న కుటుంబం నుంచి వచ్చి కష్టపడి ఎదిగాను. వారిలా (తనపై కథనాలు ప్రచురించిన మీడియా ప్రతినిధులనుద్దేశించి) నేను బ్లాక్‌మెయిల్ చేసి డబ్బు వసూలు చేసే వ్యక్తిని కాదు' అని విజయసాయి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో టీడీపీ గుండాలు, కార్యకర్తల అకృత్యాలు పెరిగిపోయాయని, రాష్ట్రంలో నెల రోజుల్లో సాగిన రాక్షస పాలనను ప్రజలు గమనిస్తున్నారని, అధికార పార్టీ పతనం స్టార్ట్ అయిందని విజయసాయిరెడ్డి వ్యాఖ్యనించారు. వైసీపీ నేతలపై ఒక ప్రణాళిక ప్రకారం బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కొందరు మా పార్టీ వాళ్లు కూడా నాపై ఆరోపణలు చేస్తున్నారు. నా పరువు తీసేందుకు ప్రయత్నం చేస్తే మా పార్టీ వారైనా, ఇతర పార్టీల వారైనా వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు.

**వెంకన్న సాక్షిగా చెబుతున్నా**

తన ఇష్టద్కెవం వెంకటేశ్వరస్వామి సాక్షిగా తాను చెప్పేవన్నీ నిజాలేనని విజయ సాయి స్పష్టం చేశారు. బరితెగించి, హద్దులుమీరి, ఇష్టానుసారంగా వ్యవహరించిన వారందరిపైనా చర్యలు తప్పవన్నారు. తాను ఎంపీగా, ఉత్తరాంధ్ర పార్టీ ఇన్‌చార్జిగా ఉన్న తనను ఎంతోమంది వచ్చి, కలుస్తుంటారని, అంత మాత్రాన సంబంధాలు అంటగట్టేస్తారా అంటూ ప్రశ్నించారు. ఎండోమెంట్ కమిషనర్‌కు ఎవరో ఫిర్యాదు చేసినంత మాత్రాన ఆ లేఖను మీడియాకు ఎలా విడుదల చేస్తారని, మీడియాకొస్తే ఎవర్నీ ఏమీ వివరణ కోరకుండానే అడ్డగోలుగా ఎలా ప్రసారం చేస్తారని చానళ్ల యాజమాన్యాల్ని ప్రశ్నించారు. ఒక వ్యక్తి ఫిర్యాదిస్తే ఒక మహిళను కించపరుస్తారా అని అడిగారు. కనీస పరిజ్ఞానం లేని, చదువు రాని వ్యక్తి మీడియాలోకొచ్చి ఆరాచకాలు సృష్టిస్తున్నాడని, ఆ వ్యక్తెవరో అందరికీ తెలుసునని పరోక్షంగా జర్నలిస్టు వంశీకృష్ణను దూషించారు. అడ్డగోలుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ఉన్నది ఉన్నట్టుగా ప్రసారం చేసేలా తాను కూడా త్వరలో ఓ చానెల్‌ను పెడుతున్నానని విజయసాయి ప్రకటించారు. ఓ దశలో మీడియా తీరుపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఏపీలో జరుగుతున్న తంతుపై జూపూడి కూడా మాట్లాడారు.

# కేంద్రం ఇచ్చిన నిధులు ఏ ఖాతాలోకి మళ్లించారో!

(మొదటి పేజీ తరువాయి)

కలిశారని, గత ఐదేళ్లలో భారీగా నిధులు మళ్లించారని, ఆ విషయం ప్రతి శాఖ కేంద్ర కార్యదర్శి చెప్తున్నారన్నారు. అయితే ఖచ్చితంగా ఏపీ అభివృద్ధిలో మా పాత్ర ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఒకప్పుడు అభివృద్ధిలో ముందున్నటువంటి రాష్ట్రం ఇవాళ ఆంధ్రప్రదేశ్ పరిస్థితి దిక్కు తోచని విధంగా ఉందన్నారు. అమరావతి అభివృద్ధికి కూడా కేంద్రం హామీ ఇవ్వడం జరిగిందని, విశాఖపట్నం కి సంబంధించింది అనేక సమస్యల మీద కూడా మంచి నిర్ణయాలు తీసుకునే విధంగా ముఖ్యమంత్రి కి హామీ ఇచ్చామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్య మీద ఇప్పటికే సమీక్ష జరిపానని, తరచూ విశాఖ వస్తూ ఉంటానన్నారు. రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో ముచ్చటగా మూడోసారి ఓటు వేసి నరేంద్ర మోదీ నీ ప్రధాని గా, రాష్ట్రంలో చంద్రబాబు ను ముఖ్యమంత్రి చేశారని అందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదు సంవత్సరాల జరిగిన అన్యాయాన్ని సరిదిద్దీ ఆర్థిక ప్రగతి దిశగా తీసుకెళ్లే బాధ్యతను కూడా కూటమి భజస్కందాల మీద పెట్టారన్నారు. . అనేకమందికి అర్హత ఉన్నప్పటికీ కూడా పెన్షన్ రావట్లేదు.

కేవలం పేరులో ఒక అక్షరం తప్పు పడింది అని ఆరోగ్యశ్రీ లేని కారణంగా ,తీవ్ర అనారోగ్యం భారిన పడితే ఆరోగ్యశ్రీకి వారిని అనుమతించడం లేదన్నారు. ఇటువంటి సమస్యలు ఏదైనా మన దృష్టికి వస్తే ప్రజల పక్షాన ఉండి వాటిని సరిచేసి సంక్షేమ పథకాల లబ్ధిదారులకు చేర్చేలాగా వారికి న్యాయం జరిగేలాగా చేయాల్సిన బాధ్యత భారతీయ జనతా పార్టీ మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యకు వారం రోజుల్లోగా పరిష్కారం చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

వినిపించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. వాటిపై తహశీల్దార్ లు గట్టి నిఘా వుంచాలన్నారు. ఆధార్ లో ఆయా వ్యక్తుల తాజా సమాచారంతో అప్‌డేషన్ చేసే నిమిత్తం జిల్లాలో జూలై 23 నుంచి 27 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నామని దీనిపై విద్యార్థులు, ఆయా వర్గాల ప్రజల్లో అవగాహన కలుగజేసి యీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టే ఈ కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లల సమాచారం తప్పనిసరిగా నమోదు చేయడం, 18 ఏళ్లకు పైబడిన వారి సమాచారం అప్‌డేట్ చేయడం, పేర్లలో తప్పుల సవరణ వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సచివాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా వినతుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆలస్యంగా హాజరయ్యే అధికారుల పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్టు కలెక్టర్ స్పష్టంచేశారు. ఒకటి రెండు సార్లు అవకాశం ఇస్తామని అప్పటికీ సరిదిద్ధుకోనట్లయితే చర్యలు తప్పవన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని స్పష్టంచేశారు.

**ప్రజల నుంచి 188 వినతులు స్వీకరణ**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 188 వినతులు అందాయి. రెవిన్యూ శాఖకు సంబంధించి 110 వినతులు అందగా, మునిసిపల్ శాఖకు 12, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖలకు 10 వంతున, డి.ఆర్.డి.ఏ.కు 23 వినతులు అందాయి. రెడ్ క్రాస్‌కు రూ.35 వేలు విరాళం ఇచ్చిన గుమ్మలూరు విశాలాక్షి ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధిలో సి.సి.కెమెరాల ఏర్పాటుకోసం నా ఊరు విజయనగరం సంస్థ అధ్యక్షురాలు గుమ్మలూరు విశాలాక్షి రూ.35 వేలు విరాళంగా అందజేశారు. ఈ మేరకు ఆ మొత్తానికి సంబంధించిన చెక్కును రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌కు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. రెడ్‌క్రాస్ కు విరాళం ఇచ్చిన విశాలాక్షిని కలెక్టర్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో సి.పి.ఓ. పి.బాలాజీ, రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి కె.సత్యం, ప్రతినిధి ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. కారుణ్య నియామకాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అధికారులు తూ.చ పాటిస్తూ, ఉద్యోగాల భర్తీ కొరకు అవసరమైన విద్యార్హతలు, ఇతర అర్హతలు తదితర వివరాలు స్పష్టంగా పరిశీలించాలని చెప్పారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న సమస్యలను అధిగమించి, ప్రగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల ప్రగతి, పెండింగ్ సమస్యల పరిష్కారంతో పాటు కారుణ్య నియామకాలపై కలెక్టర్ శాఖల వారీగా సమీక్షించారు. పిఎమ్ విశ్వకర్మ యోజన పథకానికి భారీగా దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అంశంపై మాట్లాడుతూ తగిన చర్యలు చేపట్టాలని ఈపిడిసిఎల్ ఎస్ఈని ఆదేశించారు. టిడ్కో గృహ సముదాయాల్లో రహదారులు, విద్యుత్, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో జీవీఎంసి అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్,జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీఓ డి. హుస్సేన్ సాహెబ్,జీవీఎంసీ, పోలీస్ అధికారులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థల వివాదం నేపథ్యంలో ఒకరి హత్య

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. అప్పలనాయుడి రెండు చేతులు, గొంతుపైనా రాము, అశోక్‌లు కత్తితో తీవ్రంగా దాడి చేసి చంపేశారు. అప్పలనాయుడు చనిపోయేంతవరకు వేటాడి వేటాడి చంపినట్టు తెలుస్తోంది. అనంతరం నిందితులిద్దరూ గాజువాక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయినట్టు తెలిసింది. విషయం తెలుసుకున్న పోలీసులు అప్పలనాయుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. కాగా, అప్పలనాయుడుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని గాజువాక పోలీసులు తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి)

ఇన్ చార్జ్ కమిషనర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని తన చాంబర్ నందు జీవీఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్మెంట్) కె.ఎస్.విశ్వనాథన్ ఇతర ఉన్నతాధికారులతో కలసి సీజనల్ వ్యాధులు, స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో సీజనల్ వ్యాధులు, అతిసార వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, సురక్షిత తాగునీరు, కాలువలలో, గెడ్డలలో పూడికల తొలగింపు మొదలైన వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటి వరకు ప్రధాన గెడ్డలలో, కాలువలలో పూడికలు తొలగింపు, తాగునీటి పైపులైన్ల పరీక్షలు, నీటి నాణ్యత తనిఖీలు ట్యాంకుల క్లీనింగు, ప్రజా మరియు సామాజిక మరుగు దొడ్లలో తనిఖీలు, 5 సం. ల లోపు పిల్లలను గుర్తింపు, తదితర విషయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మలేరియా, డెంగ్యూ వ్యాధులు నమోదు, వాటి నియంత్రణకు తీసుకున్న చర్యలు, ప్రజలలో చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, నిత్యం దోమల నియంత్రణకు ఫాగింగు, స్ప్రేయింగు వాటిపై వివరాలను డి.ఎం.ఒ. తులసిని, ప్రధాన వైద్యాదికారి డా.నరేష్ కుమార్ ను అడిగి తెలుసుకొన్నారు. వర్షాకాలం లో దోమలు వృద్ధి చెందే అవకాశం వున్నందున, అలాగే దోమలు వృద్ధి చెందకుండా ఎప్పటికప్పుడు ఫాగింగ్, స్ప్రేయింగ్ చేపట్టాలని, ప్రజలు ప్రతీ వారం ఫ్రైడే డ్రైడే పాటించేటట్లు అవగాహన కల్పించాలని, కాలువలలో, గెడ్డలులో పూడికులు తొలగించాలని, రోడ్ల పైన, ఖాళీ ప్రదేశాలలో వర్షపు నీరు నిలవ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై ప్రతి ఇంటికి వెళ్లి జ్వర పీడితులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా.వి.సన్యాసి రావు, ప్రధాన ఇంజనీర్ రవి కృష్ణ రాజు, పర్యవేక్షక ఇంజినీర్లు సాంసన్ రాజు, వేణుగోపాల్ రావు, కె.వి.ఎన్.రవి, వినయకుమార్, పి.వి.వి.సత్యనారాయణరాజు, అందరు ఎ.ఎం.ఒ.హెచ్ లు, బయోలజిస్ట్ సాంబమూర్తి, మలేరియా ఇన్ స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక
# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించాలని, తన పరిధిలో పరిష్కరించే అంశాలపై దృష్టి సారించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చిత్తశుద్ధి, నాణ్యతా ప్రమాణాలతోపరిష్కరించాలన్నారు. మీ వద్దకు వచ్చిన బాధితులకు సాధ్యమైనంతవరకు మీ పరిధిలో న్యాయం చేయాలని. అలా చేయలేకపోతే సాధ్యం కాదని వివరిస్తూ స్పష్టంగా చెప్పాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధికారులు సకాలంలోహాజరుకావాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా పరిష్కారం కోసం 247 అర్జీలు నమోదయ్యాయి. కార్యక్రమం చివరిలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి "పని ప్రదేశములో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం-2013గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు రమామణి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆకలి తీర్చడమే అన్న క్యాంటీన్ల లక్ష్యం

**నర్సీపట్నం అర్బన్, జులై 15, మేజర్‌న్యూస్:** శాసనసభ్యునిగా ఎన్నికై స్పీకర్ పదవి స్వీకరించిన అయ్యన్న పాత్రుడు అన్నా క్యాంటీన్లో వెంటనే తెరిపించాలని అధికారులకు ఆదేశించా రు. వచ్చేనెల మొదటి వారంలో ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈరోజు అన్నా క్యాంటీన్ ఏర్పాటులను పనులను పరిశీలన చేశారు. పేద ప్రజల ఆకలి తీర్చాలనే లక్ష్యంతోనే అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి ఎదురుగా ఉన్న అన్నా క్యాంటీన్ను సందర్శించారు. క్యాంటీన్ ఏర్పాటు చేయనున్న భవన మరమ్మత్తు పనులను పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15వ తేదీన అన్నా క్యాంటీన్ ప్రారంభించడం జరుగుతుందని నర్సీపట్నంలో ఆగస్టు మొదటి వారంలో ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో వీటన్నింటిని మూసివేయడమే కాకుండా కొన్ని చోట్ల ధ్వంసం చేశారన్నారు. రాష్ట్రంలో పలు చోట్ల టీడీపీ నాయకులు తమ సొంత ఖర్చులతో వీటిని ఇప్పటికే నిర్వహిస్తున్నారన్నారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్వాతంత్ర దినోత్సవం రోజు నుంచి పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయరాం, మున్సిపల్ డిఇ నారాయణ, మున్సిపల్ అధికారులు, టౌన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 1912కు ఫోన్ చేసి వ్యవసాయ కనెక్షన్ పొందండి

**-పృథ్వీతేజ్ ఇమ్మడి, సిఎండి, ఏపీఈపీడీసీఎల్**



**విశాఖపట్నం, జూలై 15, మేజర్‌న్యూస్:** కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కావలసినవారు టోల్ ఫ్రీ నంబర్ 1912 కు ఫోన్ చేసి సర్వీసు పొందవచ్చని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కిళ్ల పరిధిలోని వినియోగదారులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం కాల్ సెంటర్ 1912 కు ఫోన్ చేయడం ద్వారా పొందవచ్చని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని వివిధ మీ-సేవా కేంద్రాలు, గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతోందన్నారు. ఈ కార్యాలయాల్లో కొత్త వ్యవసాయ కనెక్షన్ల నమోదు సమయంలో పత్రాలను అప్లోడ్ చేసేటప్పుడు రైతులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను దృష్టిలో పెట్టుకొని రైతులు నేరుగా ఏపీఈపీడీసీఎల్ కాల్ సెంటర్ నంబర్ 1912 కు ఫోన్ చేస్తే కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ను పొందే నూతన రిజిస్ట్రేషన్ ప్రక్రియ విధానాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి 1912 కు ఫోన్ చేసే సమయంలో రైతులు తమ ఆధార్ నంబర్, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, పట్టాదార్ పాస్ బుక్ నంబర్, సర్వే నంబర్, వాల్టా సర్టిఫికేట్ నంబర్ , కుల ధృవీకరణ పత్రం (ఎస్సీ/ ఎస్టీ వినియోగదారులకు వర్తిస్తుంది) వంటి వివరాలను తెలియచేయాలన్నారు. వినియోగదారులు మెరుగైన, నాణ్యమైన సేవలను పారదర్శకంగా పొందడానికి ఇకనుంచి గ్రామ/వార్డు సచివాలయాలు, మీ- సేవ కార్యాలయాలను సందర్శించడం కానీ, ఎవరినీ ఆశ్రయించవలసిన అవసరం కానీ లేదని వినియోగదారులు వ్యవసాయ విద్యుత్ సేవల కోసం 1912 కి నేరుగా సంప్రదించి సేవలను పొందవచ్చని, నూతన రిజిస్ట్రేషన్ ప్రక్రియ విధానాన్ని సంస్థ పరిధిలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కావలసిన రైతులందరూ వినియోగించుకోవాలని సీఎండీ పృథ్వీతేజ్ విజ్ఞప్తి చేసారు.

# ప్రపంచంలోనే ఉన్నత వైద్య విద్యా సంస్థగా కేజీహెచ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల్లో పోయి ప్రభుత్వ ఆసుపత్రులకి వచ్చేలా అవగాహనా కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, ఆధునిక పరికరాలు, సరైన సిబ్బంది లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని, వాటిని ఆదిగమించి ముందుకు సాగాలన్నారు. వైద్యులు సేవగా భావించి ఈ వృత్తిలోకి వచ్చారని, అదే స్ఫూర్తితో పనిచేయాలని గుర్తుచేశారు. అలాగే ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారాలు అందిస్తామని తెలిపారు. అదృష్టవశాత్తు దేశంలో, రాష్ట్రంలో గొప్ప దార్శనీకుడైన, విజన్ ఉన్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి మనకు ఉన్నారని కొనియాడారు. వారి ఆలోచనల మేరకు రాష్ట్రంలో 5 కోట్ల 30 లక్షల మందికి బ్రెస్ట్, సర్వేకల్ కేన్సర్ వంటి స్క్రీనింగ్ టెస్టులకు ప్రణాళిక చేయబోతున్నామని అన్నారు. 68 లక్షల మందికి ఆరోగ్య శ్రీ ద్వారా స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించబోతున్నామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో కొత్తగా 12 వైద్య కళాశాలలు నిర్మించబోతున్నామని, ఇందుకు అవసరమైన మ్యాచింగ్ గ్రాంట్ నిధులు సమీకరణ కోసం ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన వైద్య విద్యను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కేవలం ప్రభుత్వ నిధులు కోసం వేచి ఉండక, దాతల సహకారంతో కొన్ని పనులు పూర్తిచేసుకునేలా ప్రణాళికలు రచించాలన్నారు. అందరి సహకారంతో కేజీహెచ్ సమూల మార్పుకు శ్రీకారం చూడదామని అన్నారు. ఇందుకు కొంత సమయం పట్టినప్పటికీ, అందరి సమిష్టి కృషితో ప్రపంచంలోనే మంచి విద్యావ్యవస్థగా కేజీహెచ్ రూపుదిద్దుకోవాలని మంత్రి ఆకాంక్షంచారు. విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ కేజీహెచ్ వైద్యుల వద్దకు ఎంతో మంది రోగులు వస్తుంటారని, కావున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కొత్త నిర్మాణాల విషయంలో నిధులు దృష్ట్యా ఎత్తయిన కట్టడాలు జరగడం లేదన్నారు. ఇకపై నిర్మాణాలు చేపడితే రానున్న 50 ఏళ్ళను దృష్టిలో ఉంచుకొని, జీ ప్లస్ 20 తరహాలో నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య కాస్త పెరిగినప్పటికీ, ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఆసుపత్రికి ఆ సంఖ్య మరింత పెరగాల్సి ఉందని సూచించారు. ఆ దిశగా వైద్యులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. వైద్య సిబ్బంది సమస్యలు దృష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికి ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర నుంచే కాకుండా ఒడిశా నుంచి వచ్చే రోగులకు కూడా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఉందని, అయితే దాని సేవలు మరింత పటిష్టపరచి విస్తృతం చేస్తామని చెప్పారు. అధిక సంఖ్యలో రోగులు వస్తుంటారని, వారికి అవసరమైన మరుగుదొడ్లు, మౌలిక వసతులు పెంచాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, ఉత్తర శాసనసభ్యులు పి. విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి కలిగిన ఆసుపత్రి కేజీహెచ్ అని, ఎక్కడా వైద్యం అందని స్థితిలో ఈ ఆసుపత్రికి తరలిస్తారని, ఇక్కడ వైద్యులపై ఉండే నమ్మకం అదని కొనియాడారు.

అయితే ఇటువంటి ఆసుపత్రిలో సమస్యలు చాలా ఉన్నాయని, వాటిని సమకూరిస్తే ఇంతకు మించిన ఆసుపత్రి మరొకటి ఉండబోదన్నారు. కెజీహెచ్ సూపరింటెండెంట్ డా. పి.శివానంద్, ఎఎం సి ప్రిన్సిపాల్ డా. బుచ్చిరాజు, డిఎంహెచ్ఓ డా. పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ కేజీహెచ్ మరియు ఆంధ్రా వైద్య కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాల నివేదికలను మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో ఎస్. కోట శాసనసభ్యులు కె.లలితకుమారి, పి.గోవిందరావు, గండి బాబ్జి, సుధాకర్ సీతారామ్, సీనియర్ సర్జన్లు, బోధన, బోధనేతర సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, నర్సింగ్, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి - నర్సీపట్నం రోడ్డుకు మోక్షం కలిగేది ఎప్పుడు?

**-చిన్నపాటి వర్షానికి చెరువుల మారుతున్న బి.ఎన్ రోడ్డు**

**-ఆ రహదారి ప్రయాణికులకు ఓ నరకయాతన**



**బుచ్చయ్యపేట, జూలై 15, మేజర్‌న్యూస్:** బి ఎన్ రోడ్డు లో చిన్నపాటి వర్షం పడితే ఆ గోతుల్లో నీరు చేరి చెరువు నిండిందా అనే విధంగా రోడ్డుపై గుంతలు కనిపిస్తున్నాయి. వడ్డాది బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ దగ్గర మరింత అధ్వానంగా ఉండడంతో దీన్ని గుర్తించని వాహనదారులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డులో ప్రయాణించడం సాహసమేనని అంటున్నారు. కాగా..బి ఎన్ రోడ్లు మరింత నరకంగా మారుతున్నాయి. రోడ్లపై గుంతలు ఏర్పడడంతో వాహనదారులు, పాదాచారులకు తిప్పలు తప్పడం లేదు. లెక్కలేనన్ని గోతులపై గతిలేక ప్రయాణం సాగిస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నాయి. గోతులు పూడ్చేందుకు కూడా ఎవరు ముందుకు రావడం లేదు. దెబ్బ తిన్న రోడ్లు వర్షం పడగానే రోడ్లన్నీ గుంతలుగా కాకుండా చెరువులుగా మారుతున్నాయి. వాహనదారులు మాట్లాడుతూ.. వడ్డాది విశాఖ డైరీ బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ సమీపంలో రోడ్డు పూర్తిగా ధ్వంసమై పెద్ద పెద్ద గోతులతో చెరువులను తలపిస్తున్నాయి. వర్షం పడితే రోడ్డు పైన రాకపోకలు స్తంభిస్తున్నాయి. రోడ్డు పెద్ద పెద్ద చెరువులుగా ఏర్పడిందన్న ప్రమాద బోర్డులు కూడా ఎవరు ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడ రాత్రి వేళలో ప్రమాదాలు జరిగే అవకాశం వుందని, ప్రాణనష్టం జరుగకముందే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.రోడ్లు గుంతలు పడ్డ ఎవరు పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా బాధ ఎవరికి చెప్పుకోలేక పోతున్నానని అన్నారు. లీడర్లు పాలకులు వాల్ల తీరు మారరని మండిపడ్డారు. కేవలం ఓట్లు కావాలని వస్తారు.. సమస్య లు పరిష్కరించమంటే కనిపించరంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు కూడా అలాగే తయారు అయ్యారని వాపోయారు. వర్షం పడితే రోడ్లు మాకు నరకం చూపిస్తున్నాయని అన్నారు. రోడ్లు మరింత అద్వానంగా తయారయ్యాయని తెలిపారు. దీనికి తోడు కొన్ని గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకం కోసం రోడ్లు తవ్వి ఎక్కడికక్కడ వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రోగాలు వస్తు న్నాయని, వర్షం పడగానే చెరువుల్లా రోడ్లు అవుతున్నాయి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజ్ సదుపాయం లేక పోవడంతో ఇంటిలో వాడే వాడుక నీరు కూడా రోడ్డుపైకే వస్తుందని వీటిపై ఇకనైనా సంబంధించిన అధికారులు స్పందించి తక్షణమే వాహనదారులకు ఉపశమనం కలిగిస్తారని ప్రజలు కోరుతున్నారు

# బీసీల రాజ్యాధికారం కోసం కేశన శంకర రావు కృషి

### -బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాసరావు
### -ఘనంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



**విజయనగరంబ్యూరో, జూలై 15, మేజర్‌న్యూస్:** బీసీ లు రాజ్యాధికారం కోసం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర రావు విశేష మైన్ కృషి చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం అట్టాడ గ్రామంలో ఉన్న బి.ఎన్. ఆర్ వృద్ధాశ్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వృద్ధులకు పంచి పెట్టారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ఎదగాలన్నారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె సూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి బుజ్జిబాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు బోబ్బాది చంద్రనాయుడు, ప్రధాన కార్యదర్శి అతవ సన్యాసిరావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం అకాల మరణానికి కారణం

### స్థానిక కళాశాల నందు
### మోటార్ వాహనాల చట్టం పై, హెల్మెట్ పై అవగాహన



**శ్రీకాకుళం, జూలై 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశం మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసరం సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆర్. సన్యాసినాయుడు గారు స్థానిక ఎంపీర్ లా కళాశాల నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మోటారు చట్టం ప్రజలలో అవగాహన భాగంగా లా విద్యార్థులు కు అతి వేగం తో వాహనం ను నడపవద్దు అని అలా నడపడం వలన జరిగే ప్రమాదాలు ఎక్కువ అని దీని వలన జరిగే నష్టం కుటుంబం లో ఒకరిని కోల్పోవడం అని తెలిపారు. మనం హెల్మెట్ పెట్టుకోవడం నిర్లక్ష్యం చేయకూడదు అని ప్రజలలో చైతన్యం కలిగించడం లో యువత పాత్రా ఎంతైనా అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్, కె మోషి, అడ్వకేట్, ఐ పాపయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక నటీనటులకు అవకాశం

### వర్ధమాన దర్శకుడు గొల్లంగి శివకుమార్



**నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్:** ఔత్సాహిక నటీనటులకు, కెమెరా ముందు నటించాలి అనుకునే వారికి మంచి అవకాశం వర్ధమాన డైరెక్టర్ గొల్లంగి శివకుమార్ నరసన్నపేట పరిధిలో యువతకు నటన రంగంలో ఒక సువర్ణ అవకాశాన్ని కల్పిపిస్తున్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసై వారి జీవితాలపై చూపే ప్రభావము, వాటి పర్యవసానాలను కళ్లకు కట్టినట్లు చిత్రించి షార్ట్ ఫిలిం రూపంలో విడుదల చేయడానికి చేస్తున్న సన్నహక కార్యక్రమంలో భాగంగా, 20 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల మధ్య గల యువతీ యువకులు ఈ షార్ట్ ఫిలింలో నటించడానికి అవకాశం కల్పించేందుకు గొల్లంగి శివకుమార్ తన వంతు ప్రయత్నంగా నరసన్నపేట పరిసర ప్రాంతాలలోని యువతీ యువకులు ఒక నిమిషం నిడివి ఉండేలా స్వయంగా నటించిన వీడియోను9182238403 నెంబర్కు వాట్సప్ ద్వారా పేరు వివరాలతో పంపిస్తే షార్ట్ ఫిలింలో అవకాశం కల్పిస్తామని ఒక ప్రకటనలో తెలియజేశారు. కొన్ని సీరియల్స్‌లో నటించేందుకు తండ్రి క్యారెక్టర్ కు 45 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్య వయసు కలిగిన నటులు కావాలని తెలియజేశారు. ఉత్సాహం కలిగిన యువతీ యువకులు వర్ధమాన దర్శకుడు గొల్లంగి శివకుమార్ ను సంప్రదించి సీరియల్ సినిమా రంగంలో నటించే అవకాశాన్ని పొందవచ్చు.

# ఫిర్యాదులు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు ఆదేశం



**శ్రీకాకుళం, జూలై,15, మేజర్‌న్యూస్:** ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆయనతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఫిర్యాదులను పరిష్కరించాల్సిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని చెప్పారు. జి. సిగడాం మండలం వెలగాడ గ్రామానికి చెందిన పెట్టి ఆదిలక్ష్మి నడవలేని పరిస్థితిని కలెక్టర్ గమనించి ఆయనే ఆమె వద్దకు వెళ్లి ఆమె సమస్య అడుగగా ఆమెకు సంబంధించిన భూ సమస్య గూర్చి కలెక్టర్ కు వివరించగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికకు 191 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతీ జిల్లా అధికారి ప్రతీకూల వార్తలపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. నిర్ణీత సమయంలో పూర్తి సమాచారంతో వివరణ జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ వెంకటేశ్వరరావు, ఉప కలెక్టర్ రామ్మోహనరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనధికారలే అవుట్లపై చర్యలు తీసుకోండి



**పార్వతీపురం రూరల్, జూలై 15, మేజర్‌న్యూస్:** పట్టణంలో అనేక ప్రాంతాల్లో అనధికార లేఅవుట్లు వెలుస్తున్నాయి ,అలాగే బిల్లబంద, మరియు గోర్జిని ఆక్రమణ చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు గొర్లి సన్యాసి ,పాకల సన్యాసి డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. మునిసిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా అనధికార లే అవుట్లపై చర్యలు చేపట్టాలని కోరారు. వాయిస్ స్పందించిన ఆర్డీఓ హేమలత సంబంధిత అధికారులు సమగ్రమైన విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని చరవాణి( ఫోన్ ) ద్వార ఆదేశాలు ఇచ్చారు.

# ప్రభుత్వ మహిళా కళాశాలలో ఘనంగా ఇంటర్నేషనల్ స్కిల్ డే

**శ్రీకాకుళం, జూలై 15, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మహిళా కళాశాల శ్రీకాకుళం నందు 15-7 -2024 తేదీన ఐ. క్యు. ఏ. సి విభాగం వారైనా శ్రీమతి ఎస్ .పద్మావతి మరియు కామర్స్ విభాగాధిపతి ఎల్. కృష్ణారావు సంయుక్తం గా "ఇంటర్నేషనల్ స్కిల్ డే" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే .సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వయం శక్తిపై ఎదగాలని ,నూతన పారిశ్రామికవేత్తలుగా వారు రూపుదిద్దుకోవాలని అన్నారు. ఐ క్యుకేసి కోఆర్డినేటర్ ఫ్లస్ పద్మావతి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలలో కొనడం వలన వారి ఎన్నో నూతనాంశాలు తెలుసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జె .ఉమామహేశ్వర్ (జిల్లా పరిశ్రమ కేంద్ర మేనేజర్), మాట్లాడుతూ-నిరుద్యోగాన్ని నిర్మూలించాలంటే స్వయంగా పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే సరైన మార్గమని అన్నారు. తర్వాత గౌరవ అతిథులు సూర్య కిరణ్ (లీడ్ బ్యాంకు మేనేజర్ ) ప్రభుత్వం ద్వారా బ్యాంకులు కల్పించే పథకాలను విద్యార్థులకు తెలియజేశారు. తర్వాత ఇండస్ట్రీ ప్రమోటర్ అసిస్టెంట్ మేనేజర్ రవి కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప పారిశ్రామిక వేత్తలుగా మారి భవిష్యత్తులో అన్నారు. ఇంకా ఈ



కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రమేష్ కృష్ణ,అసిస్టెంట్ డైరక్టర్ ఇండస్ట్రీస్ సెంటర్ పివి రఘునాథ్ , ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి .శంకర్ నారాయణ , అక్కడ మీక్ కో ఆర్డనేటర్ సీ. హెచ్. కృష్ణా రావు ,మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు

### లైంగిక దాడికి గురైన బాలికను పరామర్శించిన రాష్ట్ర
### ఎస్ టీ కమిషన్ చైర్మన్ డా డి వి జి శంకర రావు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు



**విజయనగరంబ్యూరో, జూలై 15, మేజర్‌న్యూస్:** లైంగిక దాడికి గురైన బాలిక కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ఎస్.టి కమిషన్ తరపున ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు రాష్ట్ర ఎస్ టీ కమిషన్ చైర్మన్ డా డి వి జి శంకర రావు తెలిపారు. రామభద్రపురం లో లైంగిక దాడికి గురై స్థానిక ఘోష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించే నిమిత్తం రాష్ట్ర ఎస్ టీ కమిషన్ చైర్మన్ డా డి వి జి శంకర రావు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు లు సోమవారం ఆసుపత్రిని సందర్శించి పసికందు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పాప ఆరోగ్యం బాగుందని, ఈ రోజు డిశ్చార్జ్ చేస్తున్నామని వైద్యులు తెలిపారు. ఇంటివద్ద మెరుగయ్యే వరకు వైద్యం అందించాలని, ఐ సి డి ఎస్ శాఖ నుండి బాలిక పూర్తిగా కోలుకున్న వరకు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ పసికందు పై లైంగిక దాడి తో సభ్య సమాజం సిగ్గుపడుతోందని, నేరస్తుని వెంటనే పట్టుకున్నప్పటికీ శిక్షలు కఠినంగా ఉండాలని, అప్పుడే ఇలాంటి చర్యలు చేసేవారికి భయం కలుగుతుందని డా. శంకర రావు తెలిపారు. పోక్సో చట్టం క్రింద గత ఏడాది 34 వేల కేసులు నమోదు కాగా ఇంకనూ 1లక్ష 30 వేల కేసు లు కోర్ట్ లలో పెండింగ్ ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి కేసుల విషయం లో సత్వర తీర్పులు, సత్వర శిక్షలు అమలు చేసేలా పోలీస్‌లు, న్యాయస్థానాలు సహకరించాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తో చర్చించి జిల్లా పరిషత్ నుండి బాధిత కుటుంబానికి భరోసా నిచ్చేలా కొంత ఆర్థిక సహాయాన్ని అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయవలసి ఉందని పేర్కొన్నారు. తక్షణ మెరుగైన వైద్యం అందించడం తో బాలిక కొలుకుందని , వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల చైర్మన్ కేసలి అప్ప రావు, జిల్లా పరిషత్ 5వ కమిటీ చైర్పర్సన్ శాంతకుమారి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. భాస్కర రావు, ఐ సి డి ఎస్ పి డి శాంతకుమారి, ఘోష ఆసుపత్రి సూపరింటెండెంట్, గైనకలాజిస్ట్ డా.అరుణ శుభ శ్రీ, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# సహారా ఇండియా ఖాతాదారుల డిపాజిట్ సొమ్మును వెంటనే చెల్లించాలి

**శ్రీకాకుళం, జూలై 15, మేజర్‌న్యూస్:** సహారా ఇండియా ఖాతాదారులకు వెంటనే తమ డిపాజిట్ల సొమ్ము చెల్లించాలని లేకుంటే దశలవారీ పోరాటాలు చేపడుతామని సిఐటియు జిల్లా అధ్యక్షులు సి. హెచ్.అమ్మన్నాయుడు, సహారా ఇండియా ఖాతాదారుల పోరాట కమిటీ జిల్లా అధ్యక్షులు బోయిన సత్యన్నారాయణ హెచ్చరించారు. సహారా ఇండియా సంస్థ ఖాతాదారులకు,ఏజెంట్లకు పూర్తిగా డబ్బులు చెల్లించాలని కోరుతూ శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహారా ఇండియా తమ సంస్థను నమ్మిన ఖాతాదారులకు ఏజెంట్లకు టోకరా వేసి మోసం చేసిందని అన్నారు. తమ సంస్థలో డబ్బులు పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని ఆశ చూపి ఏజెంట్ల, ఖాతాదారుల నుండి వేల కోట్ల రూపాయలు వసూలు చేసిందని, ఖాతాదారులకు ఇచ్చిన బాండ్స్ కు సమయం ముగిసినా డబ్బులు ఇవ్వకుండా సహారా సంస్థ దుర్మార్గంగా వ్యవహరిస్తుంది. సుప్రీం కోర్టు 2012లో 15% వడ్డీతో సహారా ఖాతాదారులకు వారి డిపాజిట్ సొమ్మును చెల్లించాలని ఆదేశాలు జారీచేశారని తెలిపారు. సహారా ఇండియా ఖాతాదారులకు డబ్బులు చెల్లించకపోయినా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కేంద్ర బిజెపి పెద్దల అండదండలు సహారా సంస్థకు ఉండటమే కారణమని విమర్శించారు. ఈ సంస్థలో మన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ, ఉత్తరాధ్రి రాష్ట్రాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టారు. దేశవ్యాప్తంగా 4 కోట్లకు పైగా బాధితులు ఉన్నారని, జిల్లాలో లక్ష మంది వరకు బాధితులకు 500 కోట్ల రూపాయలు వరకు చెల్లించాల్సి ఉందని అన్నారు. 2018లో బాండ్స్ డబ్బులు ఇస్తామని చెప్పి మళ్లీ వాటిని సహారా క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ అని, స్టార్స్ మల్టీపర్పస్ కో-ఆపరేటివ్ సొసైటీలలో ఆ సొమ్మును మళ్ళించడం జరిగిందని అన్నారు. చివరకు



ఇన్నేళ్ళ తరువాత సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సెంట్రల్ రిజిస్టర్ కోపరేటివ్ సొసైటీ ద్వారా దేశం మొత్తం ప్రతీ ఖాతాదారుడుకి చెల్లింపులు చేస్తామని మీడియా ముఖంగా కేంద్రమంత్రి అమిత్ షా 18, జూలై 2023న చెప్పినా నేటికి సం?రం కాలం గడిచినా ఇంతవరకు దేశం మొత్తంపైన 5% (రూ? 10,000/-) కూడా ఖాతాదారులకు చెల్లింపులు జరుగలేదని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సహారా ఇండియా సంస్థ పై చర్యలు తీసుకుని ఖాతాదారులందరికీ మొత్తం డబ్బులను వారి ఖాతాలో జమ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా పరిషత్ గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్య, జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, శ్రీకాకుళం పట్టణ కన్వీనర్ ఆర్.ప్రకాష్, సహారా ఖాతాదారులు, ఏజెంట్లు బి.సత్తిరాజు, పి.బాబురావు, సి.హెచ్.మాధవరావు, కెవిపి.రావు,బివి.రమణ, వి.కాశీవిశ్వనాద్, పి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలకు వెంటనే పరిష్కారం చూపాలి



**పార్వతీపురం, జూలై 15, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు, ఆర్.డి.ఒ. కె. హేమలత ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజలు అందించిన అర్జీలపై వెంటనే స్పందించి పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. సహారా సంస్థకి ప్రజల నుండి పార్వతీపురం మన్యం జిల్లా బ్రాంచ్ నుంచి సుమారు 100 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, తర్వాత సహారా సంస్థ మోసం చేయడం తో జిల్లా నుంచి సహారాకి కట్టిన 100 కోట్ల రూపాయలు ప్రజలు నష్టపోయారని, సహారా సంస్థ ద్వారా పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో రావలసిన వంద కోట్ల ప్రజలకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని బాధితులు, సహారా బాధిత ఖాతాదారులు, ఏజెంట్లు అర్జీ అందజేశారు. లి కొమరాడ మండలం కుంతేశుగ్రామపంచాయతీ జాప్పంగి గ్రామానికిరోడ్డు సదుపాయంలేక యిబ్బందులు పడుతున్నామని, మట్టిరోడ్డు వర్షాలకు కొట్టుకుపోయిందని, కావున మసిమండ గ్రామం నండి తేగలపాడు మీదుగా జాప్పంగి గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలని సర్పంచ్ చోడి పెంటయ్య, గ్రామస్తులు అర్జీ అందజేసారు. పార్వతీపురం మండలం గూడారి వలస గ్రామంలో 70 కుటుంబాలు జీవిస్తున్నాయని, గ్రామానికి మినీ అంగన్వాడి సెంటర్ లేక గర్భిణీలు, పిల్లలు, బాలింతలు ఇబ్బంది పడుతున్నారని గ్రామంలో మినీ అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయాలని కర్రి ఉషారాణి దరఖాస్తు సమర్పించారు. సాలూరు మండలం జీగిరాం గ్రామంలో చాలా సంవత్సరాలనుండి ఎఫ్. పి. షాప్ డీలర్ పోస్ట్ ఖాళీగా ఉన్నందున గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, గ్రామంలో చాలామంది ఎస్సీ నిరుద్యోగులు, మహిళా సంఘాలు వారు ఉన్నారని వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి శాశ్వత ఎఫ్. పి. షాప్ డీలరుగా నియమించవలసిందిగా గ్రామ ప్రజలు, మహిళా సంఘాలు వారు కోరారు. కొమరాడ మండలం దలియపేట గ్రామానికి చెందిన కె.విజయ తన కుమారుడు విభిన్న ప్రతిభావంతుడని, పెన్షన్ సర్టిఫికెట్లు లో మండలం మరియు జిల్లా పేరు తప్పుగా నమోదయిందని, తప్పులను సవరించాలని కోరారు. గుమ్మలక్ష్మీపురం మండలం జర్న గ్రామానికి చెందిన కె.రెల్లమ్మ, ఇతరులు 2021-2022 సంవత్సరంలో పీఎంజేఏవై సంబంధించిన హౌసింగ్ బిల్లులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. సీతానగరం మండలం చెల్లంనాయుడువలస గ్రామానికి చెందిన డి.జి.ఎస్.వి.త్రినాథ్ లక్ష్మీపురం గ్రామ రెవెన్యూలో భూమి ఉందని, ఆ భూమి తన యొక్క కుమార్తెకు రిజిస్ట్రేషన్ చేయుటకు బొబ్బిలి సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో వివరాలు ఓపెన్ కాకపోవడం వలన రిజిస్ట్రేషన్ అవ్వలేదని దరఖాస్తు అందజేశారు. పార్వతీపురం మండలం పార్వతీపురం గ్రామానికి చెందిన జి. పద్మావతి జగనన్న చేయూత డబ్బులు మంజూరు చేయాలని కోరారు. పార్వతీపురం మండలం సుడిగాం గ్రామానికి చెందిన మజ్జి దశరథ విభిన్న ప్రతిభావంతుడనని, ఉన్నత విద్య అర్హత కలిగి ఉన్నానని, విభిన్న ప్రతిభావంతుల శాఖ లో ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. సీతానగరం మండలం పెదబోగిల గ్రామానికి చెందిన కురమాల కరుణమ్మ తన భర్త 10నెలల క్రితం మరణించారని, వితంతు పెన్షను మంజూరుచేయాలని కోరారు.

# ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రజా దర్బార్

### -అర్జీదారుల్లో హర్షాతిరేకం
### -సమస్యలు వింటూ పరిష్కారానికి హామీ



**పార్వతీపురం, జులై 15, మేజర్‌న్యూస్:** అయ్యా మా ఊరికి కరెంటు సక్రంగా రావడం లేదు ఒకవేళ వచ్చిన మిల్క్ మినుకుమ అంటూ ఓల్టేజీ డ్రాప్ తో బిల్లులు తప్ప మా గ్రామంలో వెలుగులు నింపడం లేదు బాగు చేయండి అని అధికారులకు మొరపెట్టుకుంటున్న ఫలితం శూన్యం అవుతుంది అంటూ పార్వతీపురం మండలం సీతానగరం తదితర గ్రామాలకు చెందిన గ్రామస్తులు పార్వతిపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ముంగిట బోరుమని విలపిస్తూ వినతించడం కనిపించింది. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా తన స్వగృహం వద్ద పార్వతీపురంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. సోమవారం నాటి ప్రజా దర్బార్‌కు నియోజకవర్గ నలుమూలల నుండి వారి వారి సమస్యలు ఏకరు పెడుతూ వినిపించడం కనిపించింది. ముఖ్యంగా నర్సిపురం గ్రామంలో కరెంటు కోతలు నాణ్యమైన విద్యుత్తు అండకా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు స్పందించినాయన సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి తగు చర్యలు కోసం ఆదేశించి సమస్య పరిష్కారానికి మార్గం సుగమం చేయడం గ్రామస్తులు ఆనందాన్ని కలిగించింది. పట్టణము మరి గ్రామాల్లో పూడిక తీతలు సరిగ్గా చేపట్టుగా కాలువల్లో మరుగు నీరు పేరుకుపోయి దుర్గంధంతోపాటు దోమలు వ్యాప్తి చెంది అనారోగ్య పాలన పడుతున్నామని వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు పటిష్టంగా చేపట్టి రక్షణ చర్యలు చేపట్టాలని దృష్టి తీసుకురాగా అధికారులతో మాట్లాడి తగు పరిష్కారానికి భరోసా ఇచ్చారు. అలాగే పార్వతిపురం పట్టణంలోని మరి కొంతమంది గత కొన్నాళ్లుగా నిరుపేదలుగా ఉంటూ స్థిర నివాసం లేక అద్దె గృహాల్లో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఇల్లు మంజూరు చేయాలని వెనుతించగా సానుకూలంగా స్పందించి తగు చర్యలకు భరోసా ఇవ్వడం కనిపించింది. ఇలా సామాజిక వ్యక్తిగత సమస్యలపై పలువురు ఎమ్మెల్యే దృష్టికి వినిపించగా సంబంధిత శాఖలతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టడం అర్జీదారుల్లో ఆనందాన్ని కలిగించింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 18 నుండి ఆగస్టు 2 వరకు కుష్ఠ వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, జూలై 15, మేజర్‌న్యూస్:** ఈ నెల 18 నుండి ఆగస్టు 2 వరకు కుష్ఠ వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో కుష్ఠ వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం పోస్టర్ ను ఆయన ఆవిష్కరణ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, జిల్లా పరిషత్ సీఈవో వెంకటేశ్వరరావు, ఉప కలెక్టర్ రామ్మోహనరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. మీనాక్షి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**కుష్ఠ వ్యాధి లక్షణాలు**

చర్మంపై స్పర్శ లేని, నొప్పి లేదా దురద లేని మచ్చలు, చర్మంపై ఎర్రని లేదా రాగి రంగు మచ్చలు, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పి లేని బుడిపెలు, కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం, కనుబొమ్మల మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, నొప్పిగా ఉన్న నరములు, చేతులు/పాదాలు /నరాలయందు తిమ్మిర్లు కలిగి ఉండడం, అరితేతులు/కాళ్లు పాదాలు స్పర్శ లేకపోవడం మరియు పొడిబారిపోవడం(చెమట పట్టకపోవడం), చేతులు, పాదాలయందు నొప్పి తెలియని గాయాలు లేదా పుండ్లు కలిగి ఉండడం, చేతివేళ్లు కాలివేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం, చల్లని లేదా వేడి వస్తువులు గుర్తించలేకపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, మణికట్టు లేక మడమను పైకి లేపలేకపోవడం వంటి లక్షణాలు కూడా ఉండవచ్చు. కాళ్ళ నుండి చెప్పులు జారిపోవడం. ఈ లక్షణాలు ఉన్నట్లైతే మందులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. మీనాక్షి తెలిపారు.

# 452 వ రోజుకు చేరుకున్న అన్న క్యాంటీన్



**శ్రీకాకుళం, జూలై 15, మేజర్‌న్యూస్:** అన్నా క్యాంటీన్ నిర్వహణతో నిత్యం వందలాది మంది ఆకలి తీరుస్తున్న గొండు శంకర్ కు పేదలు, అన్నార్తులు, ఆనాధలు నీరాజనాలు పడుతున్నారు. నేటికీ 452 రోజులుగా నగరంలోని ఏడు రోడ్ల కూడలి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో ప్రతిరోజూ క్రమం తప్పకుండ పేదల కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్ వాహనాలు సమయానికి సిద్ధంగా వుంటున్నాయి. పేరు కోసమో, గొప్పకోసమో, ఇంకేదో ఆశించి కాకుండా, ఖర్చుకు వెనుకాడకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి పేదలకు రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ మన్ననలు పొందుతున్నారు గొండు శంకర్. ప్రభుత్వ అన్నా కాంటీన్లు మూతపడిన తరుణంలో చంద్రబాబు లక్ష్యాన్ని నియోజవర్గ కేంద్రంలో తన లక్ష్యంగా మార్చుకుని శంకర్ ప్రారంభించిన అన్నా కాంటీన్లు లక్ష్యాన్ని నెరవేరుస్తున్నాయి.


**తహసీల్దార్ వారి కార్యాలయం గాజువాక**

యస్.యల్.నెం. 203/2023

యుఎల్‌సి -ఎన్‌ఓసీ 20145 -2018

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ కొటిని వెంకట రవి తండ్రి ; అప్పారావు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (ఎన్‌ఓసీ) నిరంభ్యతర ధృవీకరణ పత్రము మంజూరుచేయవలసిందిగా కోరియున్నారు

| గ్రామము | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 87 | 71-2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగాతెలియజేయవలసిందిగా కోరడమైనది

తహసీల్దార్, గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం గాజువాక**

యస్.యల్.నెం. 06/2024

యుఎల్‌సి -ఎన్‌ఓసీ 21271 -2018

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ రౌతు కృష్ణ తండ్రి ; ఆదినారాయణ క్రింద పట్టికలో తెలిపిన భూమికి (ఎన్‌ఓసీ) నిరంభ్యతర ధృవీకరణ పత్రము మంజూరుచేయవలసిందిగా కోరియున్నారు

| గ్రామము | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 202 | 71-2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగాతెలియజేయవలసిందిగా కోరడమైనది

తహసీల్దార్, గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం గాజువాక**

యస్.యల్.నెం. 272/2023

యుఎల్‌సి -ఎన్‌ఓసీ 20145 -2018

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ ప్రీతమ్ లాల్ సాహు తండ్రి ; తుకారామ్ సాహు (లేటు) క్రింద పట్టికలో తెలిపిన భూమికి (ఎన్‌ఓసీ) నిరంభ్యతర ధృవీకరణ పత్రము మంజూరుచేయవలసిందిగా కోరియున్నారు

| గ్రామము | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 166 | 71-2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగాతెలియజేయవలసిందిగా కోరడమైనది

తహసీల్దార్, గాజువాక

## శ్రీ కృష్ణ అలంకరణలో జగన్నాథ స్వామి దర్శనం



**చోడవరం, జూలై 15, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పురాతన ఆలయం శ్రీదేవి భూదేవి సమేత కేశవ స్వామి ఆలయ ప్రాంగణం ఇంద్రజ్యమనంలో బలబద్ర, సుభద్ర ,సమేత జగన్నాథ స్వామి దశ అవతార విశేష అలంకరణలో భాగంగా సోమవారం శ్రీ కృష్ణ అలంకరణలో జగన్నాథ స్వామి దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామచార్యులు ఆధ్వర్యంలో జగన్నాథ స్వామిని శ్రీ కృష్ణనిగా అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కాగా నేడు మంగళవారం శ్రీ వెంకటేశ్వర అలంకరణలో జగన్నాథ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

### నిరుపేదల మహిళలకు
## 90 బియ్యం బ్యాగులు పంపిణి



**అనకాపల్లి, జూలై 15, మేజర్‌న్యూస్:** విశాఖ తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు దాడి రత్నాకర్ జన్మదిన వేడుకల్లో భాగంగా కస్పావీధిలో మాజీ కౌన్సిలర్ కోటిపల్లి జెజిబాబు, కోటిపల్లి శ్రీను ఆధ్వర్యంలో నిరుపేదల మహిళలకు 90 మందికి ఐదు కేజీలు రైస్ బ్యాగులను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి టౌన్ సిఐ జిశంకర్రావు హాజరై నిరుపేదలకు పంపిణీ చేశారు. ముందుగా జనసేన నాయకులు కాంద్రేగుల జోగేంద్ర, ఎల్లపు శ్రీను కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. అనంతరం పట్టణ సిఐని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి గోళి మురళి, రీసు ఆచారి, శౌంత్యణ సతీష్, జి.భాగ్యలక్ష్మి, ధవలేశ్వరం లక్ష్మణరావు, మహిళలు పాల్గొన్నారు.

## అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీ పట్టివేత



**అనకాపల్లి, జూలై 15, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం గంగవరం గ్రామంలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు అనకాపల్లి మైన్స్ ఏ డీ సుబ్బారాయుడు ఆదేశాలతో టెక్నికల్ అసిస్టెంట్ సోమవారం దాడి చేసి ఒక లారీని పట్టుకున్నారు. అనంతరం రక్షణ నిమిత్తం పోలీసులకు అప్పగించామని, ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం జరిమానా విధిస్తామని మైన్స్ అనకాపల్లి సాంకేతిక సిబ్బంది తెలిపారు.

### నేడు అనకాపల్లిలో డి 1 సెక్షన్ పరిధిలో
## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అనకాపల్లి ప్రతినిధి, జూలై 15, మేజర్‌న్యూస్:** అనకాపల్లి డి వన్ సెక్షన్ పరిధిలో గల ఎల్బీనగర్ లీడర్లో మంగళవారం ఉదయం 9 .30గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగని ఉందని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి పట్టణంలో గల కోనేటి వీధి, గాంధీ బొమ్మ సెంటర్, పెరుగు బజార్ ,పప్పుల వీధి, కరణాల వీధి ,గొల్ల వీధి తదితర ప్రాంతాలలో మరింత మెరుగైన విద్యుత్తును అందించేందుకు 11కె.వి లైన్ రిపేర్లు నిర్వహిస్తున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఈ సమయములో వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరుతున్నామని అన్నారు.

### విశాఖ నుంచి తిరుపతికి
## రోజూ టూర్ ప్యాకేజీ

### -ఏసీ స్లీపర్ బస్సులో ప్రయాణం
### -ప్రకటించిన ఏపీటీడీసీ

**విశాఖపట్నం, జూలై 15, మేజర్‌న్యూస్:** విశాఖ నుంచి తిరుపతికి నిత్యం టూర్ ప్యాకేజీ అందుబాట్లో ఉంది. ఈ నెల 19నుంచి ఈ ప్యాకేజీ అమలు చేస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) సోమవారం ప్రకటించింది. వివరాలిలా ఉన్నాయి. టిక్కెట్ ధర పెద్దలకు రూ.6,300, పిల్లలకు రూ.6వేలుగా నిర్ణయించారు. విశాఖలోని అప్పుఘర్ యాత్రీ నివాస్ నుంచి ఏసీ స్లీపర్ బస్సు తొలిరోజు మధ్యాహ్నం 3గంటలకు బస్సులో బయల్దేరి 3.15గంటలకు ఎంవీపీ కాలనీ, 3.30గంటలకు మద్దిలపాలెం ఆర్టీసీ కాంప్లెక్సు, 4గంటలకు ఎన్ఏడీ, 4.15కి గాజువాక, 5గంటలకు అనకాపల్లి బైపాస్, మీదుగా రాజమండ్రి చేరుకుంటుంది.

**రెండోరోజు షెడ్యూల్**

తెల్లవారుజామున 6గంటలకు శ్రీకాళహస్తి హరిత హొటల్‌లో ఫ్రెష్ అప్ అయ్యి అనంతరం ప్రయాణికులు అల్పాహారం తీసుకోవచ్చు. 10గంటలకు తిరుపతి దర్శనం అనంతరం హరిత హొటల్ శ్రీనివాసం వద్ద భోజనం ఉంటుంది. తర్వాత తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ దర్శనం ఉంటుంది. రాత్రి 7గంటలకు శ్రీకాళహస్తి వద్ద హరిత హొటల్‌లో రాత్రి భోజనం అనంతరం 8గంటలకు శ్రీకాళహస్తి నుంచి విశాఖకు తిరుగు ప్రయాణం ఉంటుందని నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.

**మూడో రోజు ఇలా..**

ఉదయం 9గంటలకు విశాఖలో టూర్ ముగుస్తుంది. మరిన్ని వివరాలకు ఏపీటీడీసీ సిబ్బంది 88974 64333 (మార్కెటింగ్), 98488 13584 (సీఆర్‌వో) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు. ఈ ప్యాకేజీని ఏపీటీడీసీ వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. టూరిజం. ఏపీ.గవ్.ఇన్‌లో కూడా బుక్ చేసుకోవచ్చు. అయితే ఈ ప్యాకేజీని కనీసం వారం రోజుల ముందు బుక్ చేసుకోవాల్సి ఉంటుందని ఏపీటీడీసీ సీఈవో ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

## గ్రామ స్థాయి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామసందర్శన

### -ప్రతి గురువారం ఒక గ్రామంలో పర్యటించాలి -ప్రభుత్వ సంస్థల పనితీరును సమీక్షించాలి
### -పట్టణాల్లోనూ వార్డు సందర్శన కార్యక్రమం -జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడి




**విజయనగరం బ్యూరో, జూలై 15, మేజర్‌న్యూస్:** గ్రామ, వార్డు స్థాయిలో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే లక్ష్యంతో జిల్లాలో యీ గురువారం నుంచి గ్రామ, వార్డు సందర్శన కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్టు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. మండల నోడల్ అధికారి నేతృత్వంలో తహశీల్దార్, ఎంపిడిఓ, ఇతర మండలస్థాయి అధికారులతో కూడిన బృందం ప్రతి గురువారం మండలంలోని ఒక గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకొని మండల స్థాయిలో పరిష్కరించదగిన వాటిని అక్కడే పరిష్కరించాల్సి వుంటుందన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని వాటిని జిల్లా స్థాయి అధికారులకు నివేదించాల్సి వుంటుందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.అంబేద్కర్ జిల్లా అధికారులతో నేరుగా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో జిల్లా, మండల అధికారులు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సూచనలు, దిశానిర్దేశం చేశారు. గ్రామ వార్డు సందర్శనకు వెళ్లే అధికారులు ఆయా గ్రామం లేదా వార్డులోని అన్ని ప్రభుత్వ సంస్థలను సందర్శించి ఆయా సంస్థల పనితీరును, ఆ సంస్థల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను సమీక్షించాలన్నారు. గ్రామంలోని వివిధ శాఖల ప్రభుత్వ సిబ్బంది అందిస్తున్న సేవలను, వారి పనితీరును సమీక్షించాలని ఆదేశించారు. గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు పరిశీలించి మెరుగుపరచడం, తాగునీటి సరఫరా, ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వాటిని మెరుగుపరిచే దిశగా గ్రామ సందర్శనలో చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలో పాఠశాలలు సందర్శించి అక్కడ మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, మెనూ అమలు, విద్యార్థుల విషయ పరిజ్ఞానం పరీక్షించడం, స్కూల్ కిట్లు పంపిణీపై ఆరా తీయడం వంటి అంశాలపై సమీక్షించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో మందుల లభ్యత, ప్రసవాలు, ఓపి, వర్షాకాల వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యలు తదితర అంశాలపై సమీక్షించాలన్నారు. వీటితోపాటు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, రైతుసేవ కేంద్రాలు, రేషన్‌షాపులు తదితర సంస్థల పనితీరు, వాటి ద్వారా అందుతున్న సేవలను సమీక్షించి నివేదించాలన్నారు. పట్టణాల్లోనూ మునిసిపల్ కమిషనర్ నేతృత్వంలో అధికారుల బృందం ప్రతి గురువారం ఒక వార్డులో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు. ఆయా నోడల్ అధికారులు యీ గురువారం నుంచి తమకు కేటాయించిన మండలాల్లో యీ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. నోడల్ అధికారులు, మండల అధికారుల బృందం ప్రతి నెలలో ఒక గురువారం నాడు తమ మండల పరిధిలోని ఒక సంక్షేమ హాస్టల్‌లో రాత్రి బస చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తమ పర్యటనలో భాగంగా ఆయా హాస్టల్‌లోని స్థితిగతులను తెలుసుకొని అక్కడి పరిస్థితులను చక్కదిద్దాలన్నారు. ఆయా హాస్టళ్లలో అవసరమైన వసతులపై జిల్లా స్థాయికి నివేదించాలని ఆదేశించారు. ఏ గ్రామంలోని ఇసుకను అక్కడే వినియోగించాలి మూడో ఆర్డరు ఇసుక రీచ్ ల నుంచి గ్రామాల్లో స్థానిక అవసరాలకు మాత్రమే ఇసుక వినియోగించేందుకు అనుమతించాలని కలెక్టర్ స్పష్టంచేశారు. ఇసుక రీచ్‌ల నుంచి ఇతర గ్రామాలకు తరలించేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ తరలించకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తహశీల్దార్‌లను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలే అవకాశం వున్నందున ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించే అంశంపై ప్రజల్లో అవగాహన కలిగించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. ఎక్కడా నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ఇన్‌చార్జి డి.ఆర్.ఓ. సుమబాల, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పురాతన కట్టడాల పరిరక్షణలో అధికారులు విఫలం

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, జూలై 15, మేజర్‌న్యూస్:** భీమిలి చరిత్రకు, ప్రత్యేకతకు చిహ్నాలుగా ఉండే పురాతన కట్టడాలను పరిరక్షించడంలో అధికారులు విఫలమయ్యారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. భీమునిపట్టణంకు ఎంతో చరిత్ర, ప్రాధాన్యత, ప్రత్యేకత ఉందని, అలాంటి ప్రాంతంలో ఉన్న అపురూపమైన పురాతన కట్టడాల పర్యవేక్షణపై గత పాలకులు, అధికారులు యొక్క నిర్వార్యం కారణంగా శిధిలావస్థకు చేరుకున్నాయని అన్నారు. తుప్పలు మొలిచిన బూత్ బంగ్లాలా దర్శనం ఇస్తున్నాయని అన్నారు. భారతదేశాన్ని డచ్ వారు, బ్రిటిష్ వారు పాలించేటప్పుడు భీమిలి ప్రాంతానికి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. ఎగుమతులు, దిగుమతులకు ఇక్కడ ప్రాంతాన్నే అనువుగా ఎంచుకున్నారని అన్నారు. పెద్ద పెద్ద షిప్ లు ఇక్కడకు వచ్చేవని, ఇది ఒకప్పటి ఓడరేవని అన్నారు. డచ్ పాలకులు పాలించేసమయంలో 1762 లో డచ్ సెమిట్రీస్ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ఈ ప్రాంతానికే అతిపెద్ద స్మశానవాటిక బీచ్ లో ఉన్న ఫ్లాగ్ స్మశాన వాటిక అని అన్నారు. దీనికి దగ్గరలో లైట్ హౌస్ నిర్మాణం జరిగిందని అన్నారు. ఆధునిక నావిగేషన్ కి ముందురోజుల్లో ఇక్కడకు ఓడలు నిలుపుదల కోసం వచ్చేవని అన్నారు. ఓడలకు సిగ్నల్ పాయింట్ గా లైట్ హౌస్ ఉపయోగపడేదని అన్నారు. డచ్ వారికి గుర్తులుగా ఫ్లాగ్ స్టాఫ్ స్మశాన వాటికను, కుమ్మరిపాలెంలో ఉన్న డచ్ స్మశానవాటికలు నాడు అందుబాటులో ఉండేవని చెప్పారు. దేశంలో రెండవ మున్సిపాలిటీగా, రాష్ట్రంలో మొదటి మున్సిపాలిటీగా ఉన్న భీమిలి ప్రాంతంలో పురాతన కట్టడాల పర్యవేక్షణలో అధికారులు ఎందుకు మీనమేషాలు లెక్కపెడుతున్నారని అన్నారు. భీమిలికి పర్యాటకులు ఎక్కువగా వస్తుంటారని, వారికి భీమిలి చరిత్ర తెలియజేసే విధంగా గైడ్ లను ఏర్పాటు చేస్తూ, పరిరక్షణ చేయాలని గంటా నూకరాజు కోరారు.

## తూ తూ మంత్రంగా కొత్తూరు గ్రామ సభ

### -ఉపాధి, డ్వాక్రా అక్రమాలపై గొంతెత్తిన బాధితులు
### -జగనన్న 52 ఇళ్ల స్కాం లిస్ట్ ఇవ్వాలంటూ డిమాండ్ చేసిన కూటమి నేతలు



**అనకాపల్లి, జూలై 15, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన గ్రామ సభ తూతూ మంత్రంగా నిర్వహించారు. గ్రామ సభ అనే పదానికి నిర్వచనమే మారిపోయేలా కొత్తూరులో నిర్వహించిన గ్రామ సభలోని కేవలం పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది, అధికారులతో మాత్రమే నిర్వహించారు. కనీసం గ్రామ ప్రజలకు దండోరా వేయించి గ్రామ సభ ఉంది అని చెప్పారా అనే సందేహంతో పలువురు ముక్కున వెలేసుకోవడం కొసమెరుపు అయ్యింది. గందరగోళంలో ప్రారంభమైన గ్రామ సభలో పంచాయతీ పరిధిలోని పలు అంశాలను వివిధ శాఖల అధికారులు పాల్గొని వారి వారి శాఖలు నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ తదితర అంశాలను తెలియజేసారు. వాటిలో ప్రధానంగా ఉపాధి హామీ పథకంలో కొత్తూరులోని మేట్ గా ఉన్న నాగమణి కొంత మంది నకిలీ కూలీలు ఉన్నారని, కనీసం పనికి హాజరు కాకపోయినా మస్తర్లు వేసి సుమారు 35 లక్షలు విలువ చేసే స్కాం జరిగిందని ఆరోపించారు. దీనిపై మండల ఏపీఓ సుప్రియ మాట్లాడుతూ అటువంటి ఫిర్యాదులు ఇప్పటివరకు మా దృష్టికి రాలేదని, పనికి హాజరు కాకుంటే మస్తరు వేయడం కుదరదని, అయినప్పటికీ వచ్చిన ఆరోపణల పై విచారణ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డ్వాక్రా సంఘాల్లో జరిగిన భారీ ఋణాల స్కాంలో సుమారు 30 మంది బాధితులం ఉన్నామని తమకు న్యాయం చేయాలని పలువురు డ్వాక్రా మహిళలు వేడుకున్నారు. వీటిపై సంభందిత బ్యాంక్ అధికారులు, డ్వాక్రా ఏపీఓ లపై కేసులు నమోదు అయ్యాయని, జిల్లా కలెక్టర్ స్థాయిలో విచారణ జరుగుతుందని నాయకులు బదులిచ్చారు. అనంతరం జగనన్న కాలనీలో అక్రమాలు జరిగాయని, సుమారు 52 మందికి అర్హతలేకున్నా పట్టాలు మంజూరు చేశారని జనసేన నాయకులు, కార్యకర్తలు మండిపడ్డారు. అలాగే కొత్తూరులో మంజూరు చేసిన జగనన్న ఇళ్ల లిస్టులను వీ అర్ ఓ భరద్వాజ్ తమకు అందజేయాలని పట్టుపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీశెట్టి వరాహ సత్యవతి, సర్పంచ్ సప్పారపు లక్ష్మీ ప్రసన్న, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, పంచాయతీ ఈఓ శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడి, ఆశా, పిహెచ్సీ సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసిటీలో ఉపాధి కోసం మత్స్యకారుల ఆందోళన

### జిల్లా కలెక్టర్‌కు తమ సమస్యలు తెలిపిన మత్స్యకారులు



**పరవాడ, జూలై 15, మేజర్‌న్యూస్:** జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ కారణంగా తాము ఉపాధి కోల్పోయామని ముత్యాలమ్మ పాలెం మత్స్యకారులు ఆందోళనకు దిగారు. కాగా తమ ఆందోళనలో భాగంగా ఫార్మాసిటీలో తమ మత్స్యకారులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన అధికారులు ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలు ఫార్మా డెవలపర్ స్పందించక పోవడంతో హైకోర్టు నుండి ఆర్డర్ తీసుకువచ్చిన తమకు న్యాయం జరగలేదని అంటూ అనకాపల్లి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన సంఘటన సోమవారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో చోటుచేసుకుంది. ఈ ఫిర్యాదు పై ముత్యాలమ్మపాలెం కు చెందిన మత్స్యకారులు అర్జిల్లి సోంబాబు రమణమూర్తి తదితరులు మాట్లాడుతూ తమకు ఫార్మాసిటీ ఏర్పాటు కారణంగా ఫార్మా వ్యర్ధజలాలను తమ గ్రామానికి సమీపంలో ఉన్న సముద్రంలో వదిలేస్తుండడంతో తమకు చేపల వేట సాగక ఇబ్బందులు పడుతున్నామని గతంలోనే అనేక ఆందోళన చేయగా తమలో 500 మందికి ఫార్మాసిటీలో ఉపాధి కల్పిస్తామని అధికారులు ,పరిశ్రమల యాజమాన్యాలు డెవలపర్ మాట ఇచ్చి స్పందించకపోవడంతో తప్పని పరిస్థితుల్లో హైకోర్టులో ఉపాధి కోసం కేసు వేయగా అక్కడ నుండి కూడా తమకు ఉపాధి కల్పించాలని పరిశ్రమల యాజమాన్యాలను హైకోర్టు ఆదేశించిన నేటికీ తమకు ఉపాధి అందని ద్రాక్ష గా మిగిలిపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సరే తమకు న్యాయం చేసి జిల్లా కలెక్టర్ ఫార్మాసిటీలో ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని తమ కోరుతూ ఫిర్యాదు చేస్తామని తెలిపారు .మత్స్యకారుల వెంట రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు పలువురు మత్స్యకారులు తదితరులు ఉన్నారు.

## పరవాడలో సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం



**పరవాడ, జూలై 15, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ పనులను సామాజిక తనిఖీ సిబ్బంది పారదర్శకంగా చేపట్టాలని ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ అన్నారు .సోమవారం పరవాడలో సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం నిర్వహించారు. పరవాడ మండలంలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులపై నిజాయితీగా సామాజిక తనిఖీ బృంద సభ్యులు విచారణ నిర్వహించి ఉపాధి హామీ పథకంలో అవినీతి లేకుండా చేయాలని ఎంపీపీ తనిఖీ సిబ్బందికి సూచించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు వరం లాంటిదని ఇలాంటి వాటి విషయంలో అవినీతి జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ కీర్తి స్పందన ఏపీఓ గోవిందరావు హౌసింగ్ ఏఈ రెడ్డి వైసీపీ నాయకులు గొర్లి గోపి , కుంద్రపు ద్రపు సీతారామయ్య పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మంత్రులకు, గజమాలతో ఘన స్వాగతం



**అక్కయ్యపాలెం, జూలై 15, మేజర్‌న్యూస్:** విశాఖను భారతదేశంలో ముఖ్యమైన నాలుగు నగరాలలో ఒకటిగా ఎంపిక చేసి అతి ముఖ్యమైన నగరముగా అభివృద్ధి చేసేందుకు నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, సోమవారం విశాఖకు విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కి, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కి డైమండ్ పార్క్ వద్ద క్రేన్ తో గజమాల తో సత్కరించిన ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఏయూ విద్యార్థి నాయకుడు సమయం హేమంత్ కుమార్ మరియు కిసాన్ మూర్చ విశాఖ జిల్లా జనరల్ సెక్రెటరీ పివి కృష్ణారావు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ త్వరలోనే వాల్తేరు డివిజన్ తో కూడిన పూర్తిస్థాయి రైల్వే జోన్ ఇవ్వాలని, దీని ద్వారా స్థానికులకు ఆర్టికల్ 371 డి ద్వారా 75% రిజర్వేషన్ ఉద్యోగాలలో వస్తుందని, ప్రత్యేక తరగతి హోదా కేటాయించాలని, విభజన హామీలన్నీ అమలు చేయాలని, ఆంధ్రవిశ్వవిద్యాలయంలో తక్షణమే ఉపకులపతిని నియమించాలని, సంవత్సరాలు తరబడి రోజు కూలీకి పనిచేస్తున్న సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయాలని, గ్రూప్ వన్ ఎంపిక విధానం ఒక ఉద్యోగానికి వంద మందిని ఎంపిక చేయాలని, ఏపీపీఎస్సీ ఏపీ డీఎస్సీ ఉద్యోగ వయోపరిమితి 47 సంవత్సరాలకు పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో బోధన బోధనీతర సిబ్బంది నియామకాలు తక్షణమే చేసి, బ్యాక్ లాగ్ ఉద్యోగాలన్నీ నింపాలని, ఎన్నికల హామీ ప్రకారం ప్రకటించిన 20 లక్షల ఉద్యోగాలకు వార్షిక క్యాలెండర్ విడుదల చేయాలని, పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్లు ఉచితంగా ప్రభుత్వమే ఇచ్చేలాగా చూడాలని హేమంత్ కోరారు.

### బలిఘట్టం వద్ద నిర్మాణంలో ఉన్న
## కళ్యాణమండపం వెంటనే పూర్తి చేయాలి

### అధికారులను ఆదేశించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం అర్బన్, జూలై 15, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో బలిఘట్టం సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద నిర్మాణంలో ఉన్న కళ్యాణ మండపం పూర్తి చేయడానికి అధికారులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. త్వరితగతిన కళ్యాణమండపం నిర్మాణం పూర్తి చేయాలని దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమీక్షలో పంచాయతీరాజ్ అధికారులు ఈ ఈ వి ఎస్ నగేష్ బాబు, డి ఈ .ఈశ్వరరావు, ఏఇ నర్సింగరావు పాల్గొని స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు 40 శాతం వర్క్ చేయడానికి సంబంధించిన వర్క్ ఎస్టిమేషన్ అందజేశారు.

## తాడి గ్రామం తరలింపుకు స్థల పరిశీలన



**పరవాడ, జూలై 15, మేజర్‌న్యూస్:** ఫార్మా కాలుష్యం బారిన పడిన తాడి గ్రామం తరలింపు లో భాగంగా పరవాడ మండల జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పెదముషిడివాడ గ్రామం వద్ద స్థల పరిశీలన చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పరవాడ మండల తహసీల్దార్ గణపతి రావు మాజీ ఎంపీపీ పైల జగన్నాధరావు మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస్ తెలుగుదేశం మండలం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న మాజీ కార్పొరేటర్ దుల్ల రామునాయుడు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బుగిడి గోవిందరావు రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు తాడి మాజీ సర్పంచ్ బొడ్డపల్లి అప్పారావు బలిరెడ్డి అప్పారావు కరణం నరసింగరావు కోమటి సూరిబాబు గొల్లవిల్లి అచ్చిబాబు మరియు తాడి పెదముషిడివాడ గ్రామాల ఉమ్మడి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పెదముషిడివాడ చెరువులో
## ఫార్మా వ్యర్థాలు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన సర్పంచ్ నాగమణి



**పరవాడ, జూలై 15, మేజర్‌న్యూస్:** మండలంలో గల పెదముషిడివాడ బచ్చల చెరువులో ఫార్మా వ్యర్థాలతో కూడిన డ్రమ్ములు ను నిల్వ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పల్ల నాగమణి సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఫిర్యాదు చేశారు. చెరువులో ఫార్మా వ్యర్థాలను పారివేయడంతో తీవ్రమైన దుర్గంధం తో పాటు వాయి కాలుష్యం ఏర్పడిందని వ్యర్థ ఫార్మా వ్యర్థాలు భూమి లోకి వెళ్లడంతో భూగర్భ జలాలు కలుషితం అయ్యే అవకాశం ఉందని ఇటువంటి చర్యలపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో విచారణ చేయించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ తో పాటు జిల్లా కలెక్టర్ కలిసిన వారిలో వైఎస్ఆర్సిపి నాయకులు పల్లా అప్పారావు తదితరులు ఉన్నారు.

## మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు ఘన స్వాగతం



**విశాఖపట్నం, జూలై 15, మేజర్ న్యూస్:** మంత్రిగా బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా విశాఖపట్నం కు ఈరోజు విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ కు విశాఖపట్నం విమానాశ్రయములో శంక ర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి తరుపున కే బంగార్రాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పి .ఆర్) ఘన స్వాగతం పలికారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సాధించిన ప్రగతి గురించి, సమాజానికి నిర్విరామముగా చేస్తున్న ఉచిత కంటి సేవలు గురించి మంత్రికి వివరించి, ఆసుపత్రిని సందర్శించవలసినదిగా బంగార్రాజు ఆహ్వానిం చారు. ఈ సందర్భముగా శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వార్షిక రిపోర్టును మంత్రికి అందచేశారు. విశాఖపట్నం నార్త్ శాసనసభ్యులు పెనుమత్స విష్ణుకుమా ర్ రాజు స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉద్యానవనంలో పిచ్చి మొక్కలు తొలగింపు



**పాయకరావుపేట, జూలై 15, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మంగవరం రోడ్డు కూడలి వద్ద ఉన్న ఉద్యానవనంలో సోమవారం పంచాయతీ సిబ్బంది పిచ్చి మొక్కలు తొలగించి పార్కును శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ.ఆర్.డి చంద్రశేఖర్,పంచాయతీ ఈ.వో చంద్రశేఖర్,పంచాయతీ కార్యదర్శి బి.ఎ.బి.ఎల్ మూర్తి,పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ రామావతారంలో జగన్నాథుడు



**భీమునిపట్నం, జూలై 15, మేజర్‌న్యూస్:** భీమిలిలో నిర్వహిస్తున్న జగన్నాథ రథయాత్రలో భాగంగా సోమవారం శ్రీ రామావతారంలో దర్శనమిచ్చారు. అర్చకులు ఆర్. కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. అనంతరం అవతారం యొక్క విశిష్టతను అర్చకులు భక్తులకు వివరించారు.

## పౌష్టికాహారం పంపిణీ చేసిన ఎంపీటీసీ సత్తిబాబు

### -రక్తహీనత నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి -నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ



**గరుగుబిల్లి, జులై 15, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారమును గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, తీసుకోవాలని నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) అన్నారు. మండల పరిధిలోని చిలకాం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం కిషోర్ బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారమును పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ మాట్లాడుతూ రక్తహీనత నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిం దని ఈమేరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహా రమును విధిగా తీసుకోవాలని కోరారు. రక్తహీనత మరియు, పోషకాహార లోపం నివారణకు ప్రభుత్వం పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నా రు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువు తున్న పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను నేర్పాలని కోరారు. ఈకా ర్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్నాథుడి సేవలో ఎమ్మెల్యే



**పార్వతీపురం రూరల్, జూలై 15, మేజర్‌న్యూస్:** పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగిన జగన్నాథ స్వామి మారు రథయాత్రలో స్థానిక ఎమ్మెల్యే బోనేలా విజయ్ చంద్ర పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం జగన్నాథ స్వామి మారు రథ యాత్ర దుర్గ కోవిలే ఫ్లైఓవర్ నుంచి స్థానిక పాత బస్టాండ్ వరకు జరిగింది ఈ రథయాత్రలో ఎమ్మెల్యే తో పాటు యువకులు భక్తులు పాల్గొని ప్రధాని లాగుతూ జై జగన్నాథ్ అంటూ స్మరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే జగన్నాథ రథయాత్ర కన్నుల పండుగగా ఈ సంవత్సరం జరిగిందని ,ఇది ఎంతో శుభ పరిణామం అని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో స్వామివారి యొక్క సేవ మరిచారని కనీసం రథం కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితిలో గత పాలకవర్గం ఉండేదని గుర్తు చేశారు. అనంతరం దేవతామూర్తులను రథంపై ప్రతిష్టించి భక్తుల దర్శనార్థం పాత బస్టాండ్ లో ఉంచారు .సంబంధిత దేవాదాయశాఖ అధికారులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు నిర్వహించారు.

## భవన నిర్మాణ కార్మికుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



**పాయకరావుపేట, జూలై 15, మేజర్‌న్యూస్:** భవన నిర్మాణ కార్మికుడు రొంగల శివ ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించడంతో ఎటువంటి ఆధారం లేని అయిన కుటుంబ సభ్యులకు తల్లికి రూ. 1,00,000,భార్యకు రూ.1,50,000 మొత్తం రెండు లక్షల 50 వేలు రూపాయలు భవన నిర్మాణ కార్మిక సంఘం తరపున అందించారు. ఈ మేరకు తుని పాయకరావుపేట భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు రొంగల శివ కుటుంబ సభ్యులకు సోమవారం నగదును అందించారు. కార్యక్రమంలో సభ్యులు కుంద్రపు చిన్న రావు, కుంద్రపు చంటి, చంటి, మేకల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బి. కింతాడలో పారిశుధ్య నిర్మూలన పనులు



**దేవరాపల్లి, జులై 15, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిలకింతాడ గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ బూరె బాబురావు, పంచాయతీ కార్యదర్శి జామి అప్పారావు కలిసి గ్రామ పంచాయతీ పాలకవర్గం, సచివాలయం సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, గ్రామ ప్రజలు సహకారంతో గ్రామంలో అన్ని వీధుల్లో ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకొని నిరంతరం ఏటువంటి అనారోగ్యం, అంటువ్యాధులు లేకుండా ప్రజలందరూ మంచి ఆరోగ్యంతో ఉండాలని, మంచి ఉన్నతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు అన్నం వెంకటరావు, శనివాడ రాజు, బొబ్బిలి రాము, స్వయంవరపు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలకు కేరాఫ్ కె.కోటపాడు

**కే. కోటపాడు, జూలై 15, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వ యంత్రాంగ అధికారులు, ప్రజా ప్రతినిధులు చూసీ చూడనట్లు వ్యవహరించడం వల్ల ప్రభుత్వ ఆస్తులు కొంతమంది భూ కామాంధుల గుప్పిట్లో ఆక్రమణలకు గురి అవుతున్నాయి. అలాగే మండల కేంద్రమైన కె.కోటపాడు గ్రామంలో పంచాయతీకి సంబంధించిన ఆస్తులు, అలాగే ఆర్ ,అండ్ ,బి ,కి సంబంధించిన ఆస్తులు ఆక్రమణలకు గురై, ఆక్రమణలకు కేరాఫ్ కె.కోటపాడుగా పేరు ఉంది. పట్టపగలు దర్జాగా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నా ఇక్కడ అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ, మనకెందుకులే అన్న విధంగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్ల పలు విమర్శలకు అవకాశం కలుగుతుంది. మండల కేంద్రమైన కె.కోటపాడు లో పూర్వం ప్రజల దాహాన్ని తీర్చే ప్రభుత్వ మంచినీటి బావులు సైతం కబ్జాలకు గురవుతున్నా సంభందిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. కె.కోటపాడు కో–ఆపరేట్ బ్యాంకు వద్ద , శ్రీ గౌరీ పరమేశ్వర ఆలయం వద్ద ఇలా ప్రభుత్వ బావులును సైతం కబ్జాదారులు విడిచిపెట్టలేదు. అలాగే గ్రామం లోనే కాకుండా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీకి సంబంధించిన ఆస్తులను సర్వే చేస్తే ఎన్ని విలువైన భూములు కబ్జా అయిపోయా యో అధికారులకు తెలుస్తుంది. అలాగే కె.కోటపాడు మెయిన్ రోడ్డుకి ఇరువైపులా అటు ఇటు వారపు సంత దగ్గర్నుండి దేవరాపల్లి వెళ్లే మార్గంలో సింగన్న దొరపాలెం బ్రిడ్జి వరకు కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కొందరు దర్జాగా ఆక్రమణలకు గురైనప్పటికీ ఇటు ప్రభుత్వ అధికారులు గానీ, అటు ప్రజా ప్రతినిధులు గానీ పట్టించుకోకపోవడం పట్ల పలు విమర్శలకు దారి తీస్తోంది. అలాగే సింగన్నదొర పాలెం బ్రిడ్జి దగ్గర నడిరోడ్డుపై లక్షలాది రూపాయల విలువైన స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతుంటే స్థానికుల ఫిర్యాదు మేరకు జిల్లా అధికారులు విచారణ జరిపించిన పిమ్మట అప్పటి తహసిల్దార్ తన సిబ్బందితో హడావుడిగా తరలి వెళ్లి బోర్డులు పెట్టడం జరిగిన విషయం అందరికీ తెలిసినదే. ఈ విషయం తెలుసుకున్న అధికార పార్టీ నాయకులు కొంత మంది నేటికీ తహసిల్దార్ ను ఆక్రమణ బోర్డును తొలగించాలని విపరీతమైన ఒత్తిడి తెస్తున్నట్లు ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి .ఇదిలా ఉండగా కె.కోటపాడు గ్రామపంచాయతీ ఆస్తులపైనా అలాగే ఇతర ప్రభుత్వ ఆస్తుల పై జిల్లా కలెక్టరు సమక్షంలో సర్వే జరిపినట్లయితే కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆస్తులను కాపాడినట్లు గా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్య లపై ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఏ విధంగా స్పందించగలరో ప్రజలంతా వేచి చూడవలసిందే.

# సాయి బాబా నామ సంకీర్తనలే శ్రీరామరక్ష

### శ్రీ సత్య సాయిబాబా ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు: కసిరెడ్డి అప్పలనాయుడు



**కె. కోటపాడు, జూలై 15, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయి శత జన్మ దిన ఉత్సవాలలో భాగంగా కుంద్రపు వానిపాలెం భజన మండలి ఆధ్వర్యంలో లక్ష గృహ నామ సంకీర్తన మహా యజ్ఞం కె. కోటపాడు మండలం చౌడువాడ గ్రామంలో కోరుబిల్లి అంజినాయుడు గృహంలో నామ సంకీర్తన జరిగింది. సుమారు 100 మంది భక్తులు బాబా వారి ఆశీస్సులు పొందారు. సత్య సాయి బాబా ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు కశిరెడ్డి అప్పలనాయుడు సత్సంగం నిర్వ హిస్తూ, ఈ కలియుగంలో భగవంతుడు అనుగ్రహం అన్నారు. ఇహంలో సుఖము పరములో మోక్షము పొందాలంటే నామ సంకీర్తన సులువైన మార్గమని సత్య సాయి బాబా చెప్పారన్నారు. త్రేతా యుగంలో యజ్ఞాలు, యాగాలు ప్రత్యేకంగా హెూమాలు జపాలు తపాలు ఇవన్నీ చేసి భగవంతుడు కటాక్షం కోసం చేసేవారు కానీ ఈ కలియుగంలో మానవులు జీవితం ఉరుకులు పరుగులు జీవితాలు అవడం వల్ల సమయం దేనికి సరిపోవడం లేదు. అందువలన ప్రతి ఒక్కరు భగవంతుడు మనకు ఇచ్చిన 24 గంటలలో కనీసం ఒక గంట భగవంతుడిని గుర్తుపెట్టుకొని ఆ నామ సంకీర్తనలు పాల్గొంటే అదే మనకు శ్రీరామరక్ష అని అప్పలనాయుడు అన్నారు. ఎందరో మహానుభావులు త్యాగయ్య, మీరాబాయి, సురదాసు ,రామదాసు, భగవంతుడు నామాన్ని నిరంతరం గానం చేస్తూ భగవంతుడు అనుగ్రహానికి పాత్రులు అయ్యారని విషయం మనందరికీ తెలిసిందే. 84 లక్షల జీవరాసుల్లో అత్యంత ఉత్తమమైన జన్మ మానవ జన్మ .ఈ జన్మలో సార్థకం చేసుకోవడానికి భగవంతుడు తో సహవాసం చేయడమే మన ధర్మం అందరూ చెడును విడనాడి మంచిని ఆచరించి చెడు వ్యసనాలకు దూరమై మార్గదర్శకంగా ఉన్నప్పుడు యువత కూడా మన మార్గంలో నడిచి ఉత్తమ పౌరులుగా తయారై వారికి వారి కుటుంబానికి తద్వారా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా అధికారం ఇవ్వాలని బాబా చెప్పిన విషయాలు ఈ సత్సంగం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కన్నూరు అప్పలనాయుడు, కన్నూరు చెల్లి బాబు, జె. భీమేశ్వరరావు బండారు కన్నబాబు, స్వామి నాయుడు, తదితర భక్తులు పాల్గొన్నారు.

# త్వరితగతిన కౌలు రైతులను గుర్తించాలి

### -మండల తహసిల్దార్ కె జయ వెల్లడి

### -అర్హులైన ప్రతి ఒక్కరికి కౌలు రైతు కార్డులు అందించాలి



**గరుగుబిల్లి, జులై 10, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో అర్హులైన కౌలు రైతులను గుర్తించేందుకు గ్రామ రెవెన్యూ అధి కారులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందని మండల తహసిల్దార్ కె జయ అన్నారు. మండల తహసి ల్దార్ కార్యాలయంలో సోమవారం కౌలు రైతులను గుర్తించేందుకు గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా తహసిల్దార్ కె జయ మాట్లా డుతూ గ్రామపంచాయతీలు వారి గా పది రోజుల్లో కౌలు రైతులు గుర్తింపు పూర్తి చేయాలని గ్రామ రెవెన్యూ అధికారులకు దిశ నిర్దేశం చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారిని రేగిడి విజయభారతి మాట్లాడుతూ కౌలు రైతులను గుర్తించేందుకు గ్రామ పంచాయతీల వారీగా ఇప్పటికే గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని వెల్లడిం చారు. కౌలు రైతు గుర్తింపు కార్డు ను తీసుకుంటే కౌలుదారులకు పంట నమోదు చేయడానికి అవకా శం ఉంటుందన్నారు.

అదేవిధంగా పండించిన పంటను రైతు సేవా కేంద్రాల్లో విక్రయించాలన్న, పంట నష్టం జరిగినప్పుడు నష్టపరిహారం పొందడానికైనా పంటల భీమా పొందేందుకు అర్హులని తెలిపారు. కౌలు రైతులు ప్రభుత్వం పెట్టుబడి సహాయం కింద అందజేస్తున్న అన్నదాత సుఖీభవ పథకంకు అర్హులవుతారని ఈసందర్భంగా ఏవో విజయభారతి తెలిపారు. ఈ సమావేశంలో మండల ఉపతహ సిల్దార్ పెల్లూరి సత్యలక్ష్మీకుమార్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ మండంగి కృష్ణ, వి ఆర్ ఓ లు తాతా రవికుమార్, మాదలింగి ధనుంజయ రావు, తట్టికోట శ్రీనువాసరావు, మండంగి గౌరీశంకర్రావు, ఉద్దవోలు కరుణాకరరావు, రెడ్డి వినాయకుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ బకాయిలు వెంటనే చెల్లించాలి

### చింతలపూడి సచివాలయం వద్ద ఆందోళన

**దేవరాపల్లి, జులై 15, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మికసంఘం దేవరాపల్లి మండల కమిటి అద్వర్యం చింతలపూడి సచివాలయం వద్ద దర్నా చేసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బిటి దోర మాట్లాడారు. నాలుగు వారాలు నుండి కూలీలు పనులు చేసిన వాటికి బిల్లులు చెల్లించ లేదని తెలిపారు వెంటనే పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. మే నేలలో రెండు వారాలు జూన్ నెలలో రెండు వారాలు బిల్లులు విడుదల చేయ లెదన్నారు. చింతలపూడి పంచాయతీ కోరాడ, వంతువన్నపాలెం, చింతలపూడి, కొత్తూరు, వీరభద్ర పేట గ్రామంలో ఉపాధి కూలీలు నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. గరిసింగి వాలాబు చింతలపూడి పంచాయతీలతో పాటు మండలం మొత్తం ఇదే పరిస్థితి ఉందని వెంటనే మండలం లోని పెండింగ్ లో



ఉన్న ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలని లేదంటే మండలం లో ఉన్న కూలీలను ఐక్యం చేసి ఉపాధి హామీ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున అందోళన చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గోన్నారు.

# అధికారులు అభివృద్ధికి సహకరించాలి

### -కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి -సమన్వయంతో పనిచేస్తే ప్రగతి సాధ్యం ఎమ్మెల్యే జగదీశ్వరి

### -మండల స్థాయి అధికారులకు అభివృద్ధిపై దిశ నిర్దేశం చేసిన ఎమ్మెల్యే




**గరుగుబిల్లి, జులై 15, మేజర్‌న్యూస్:** అభివృద్ధికి అధికారులంతా తమ వంతు సహకరించాలని, అదే విధ ముగా సమన్వయంతో పనిచేస్తే ప్రగతి సాధ్యమని కురుపాం నియో జకవర్గం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి అన్నారు. మండల పరిష త్తు అభివృద్ధి కార్యాలయంలో సోమవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు జగదీశ్వరి మాట్లా డుతూ అధికార యంత్రాంగం ప్రభుత్వానికి సహకరించి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని పేర్కొ న్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చే బాధ్యత అధికార యంత్రాంగం పైఉందని ఈసంద ర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి దిశ నిర్దేశం చేశారు. అదేవిధంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో మండలానికి సంబంధించి వరి విత్తనాలు ఎంత మేర పంపిణీ చేశారు. ప్రస్తుతం ఎరువులు ఎంత మేర తెప్పించారో వివరాలు తెలియజేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని రేగిడి విజయభారతికి ఎమ్మెల్యే అడిగారు . ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎరువులు, ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సమీక్ష సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు ప్రగతిని ఎమ్మెల్యేకి వివరించారు. అదే విధముగా శివ్వాం పంచాయతీ పరిధిలోని సీమనవానివలస, దత్తివలస, కారివలస గ్రామాల్లోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాలు పూర్తిస్థాయిలో మరమ్మతులు గురయ్యాయని వర్షాలు కురిసిన సమయంలో తరగతులు విద్యార్థులకు తరగ తులు నిర్వహించలేని పరిస్థితులు ఉన్నాయని నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు)తో పాటు, ఎంఈఓ నాగభూషణరావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రావి వలస, గరుగుబిల్లి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నైట్ వాచ్ మెన్ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వైద్యాధికారులు డాక్టర్ కె కార్తీక్, డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్ లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఈసమీక్ష సమావేశంలో ఎంపీడీవో పైల సూర్యనారాయణ, మండల తహసిల్దార్ కె జయ, విద్యుత్ శాఖ ఏ ఈ బొంతాడ శంకర్రావు, ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) ,కోట భరత్ కుమార్ ( సుమన్), మరడాన సింహాచ లంనాయుడు, సర్పంచ్ లు అంబటి తవిటినాయుడు (రాంబాబు), రౌతు గోవిందనాయుడు, బోను చంద్రి నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయ కులు మర్రాపు పురుషోత్తంనా యుడు, అక్కేన మధుసూదనరావు, ఎడ్ల శ్రీనువాసరావు, ముదిలిబాబు విజయవాంకుసం, నల్ల తిరుపతి నాయుడు, బొచ్చ జగదీష్, తది తరులు పాల్గొన్నారు.

## చోడవరం పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తా

### ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎల్ రాజు



**చోడవరం, జూలై 15, మేజర్‌న్యూస్:** చోడవరం మేజర్ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎల్ రాజు అన్నారు. పంచాయతీ సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది . ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్,కార్యవర్గ సభ్యులు, పారిశుధ్య కార్మికులు ఎమ్మెల్యే రాజును అభినందిస్తూ శాలువ కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీ జనరల్ ఫండ్స్ రోడ్లు, కాలువలకు వినియోగించవద్దని , శానిటేషన్, వాటర్ వర్క్, విధి దీపాల నిర్వహణ కు వినియోగించాలన్నారు. అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ భవనం, రైతు బజార్ ,తాసిల్దార్ కార్యాలయం, డ్రైనేజీ నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి పూర్తి చేస్తా మన్నారు. చోడవరం పట్టణవాసులు తనను మంచి మెజార్టీతో గెలిపించారని, వారికి రుణపడి ఉంటాను అన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా రాజకీయాలతో సంబంధం లేకుండా సత్వరం పరిష్కరించాలని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని పిలుపునిచ్చారు. పంచాయతీ కార్య నిర్వహణాధికారి నారాయణ రావు,సర్పంచ్ బండి నూకాలమ్మ, ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, వార్డు మెంబర్లు టి. శ్రీను ఇతర వార్డు సభ్యులు, సచివాలయం ,వాటర్ వర్క్, ఎలక్ట్రికల్, సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షం ధాటికి కూలిన ఇల్లు

**జి.మాడుగుల, జూలై 15, మేజర్‌న్యూస్:** రెండు రోజులుగా మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం దాటికి ఓ గిరిజన ఇల్లు కూలిపోయింది. లువ్వా సింగి పంచాయతీ కేంద్రం లో నివసిస్తున్న జర్రా సూరిబాబు ఇల్లు ఆదివారం రాత్రి గోడలు చేమ్మగిల్లి కూలిపోయింది. ఆ సమయంలో ఇంటిలో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఎప్పుడు ఇంట్లో ఉండే సూరిబాబు తన అల్లుడు ఆదినారాయణ వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో సమీప ఇంటికి వెళ్లి తలదాచుకున్నారు. కేవలం సూరిబాబు వస్తున్న వికలాంగ పెన్షన్ తోనే బ్రతుకుతెరువు సాగిస్తున్న వీరికి ఇప్పుడు కనీసం నిలువ నీడ కూడా లేకుండా పోయింది ప్రభుత్వం తమకు తక్షణమే సహాయం చేయాలని వారు కోరుతున్నారు. దాతలు ఎవరైనా ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

## భీమిలిలో మద్యం త్రాగి వాహనం నడిపిన 29 మందికి జరిమానా



**భీమునిపట్నం, జూలై 15, మేజర్‌న్యూస్:** భీమిలి ట్రాఫిక్ పి. ఎస్. లిమిట్స్ లో మద్యం త్రాగి వాహనములను నడిపిన ఇరవై తొమ్మిది మందికి డి .సౌజన్య, 15వ అడిషనల్ మెట్రోపోలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు, భీమిలి వారి ఎదుట హాజరు పరచగా మేజిస్ట్రేట్ 29 కేసులకు గాను ఒక్కొక్కరికి 10,000/- చొప్పున మొత్తముగా 2,90,000/- రూపాయలు జరిమానా ను విధించారు.

## 2వ వార్డు సచివాలయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలు అందజేత



**తగరపువలస, జూలై 15, మేజర్‌న్యూస్:** తగరపువలస ఉమ్మడి టిడిపి - జనసేన 2వ వార్డ్ సచివాలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి వర్యుల చిత్ర పటాలను వార్డ్ సచివాలయాలకు జీవీఎంసీ 2వ వార్డు జనసేన పార్టీ సీనియర్ నాయకులు నందిక రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీ - టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు కలిసి సచివాలయ సిబ్బందికి అందజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాజు నవిరి, రామోజీ సతీష్, అశోక్, రాజు, పాసి శ్రీను, రీసు గౌరీ, టిడిపి సీనియర్ నాయకులు రెండో వార్డ్ వైస్ ప్రెసిడెంట్ జగన్నాథం గణేష్, మాజీ కౌన్సిలర్ చేట్ల రమణ, దుంప శంకర్రావు, రిక్క లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎస్ జీవో 54 కాపీను దగ్ధం చేసిన యుటిఎఫ్




**దుంబ్రిగుడ, జూలై 15, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం జూలై 12వ తేదీన విడుదల చేసిన గజిట్ జీవో ఎంఎస్ నెంబర్ 54 ప్రతులను వెనక్కి తీసుకోవాలని, జిపిఎస్ ని రద్దు చేయాలని కోరుతూ నిరసనగా స్థానిక యుటిఎఫ్ నాయకులు సోమవారం మండల కేంద్రంలోని అల్లూరి విగ్రహం వద్ద జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కే రాజారావు, ఎస్ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఉద్యోగులపై ప్రభుత్వాల వైఖరి మారడం లేదని, గతంలో సిపిఎస్ రద్దు చేస్తానని వైసీపీ ప్రభుత్వం 20 అక్టోబర్ 2023 జిపిఎస్ ని తీసుకొచ్చి మోసం చేసిందన్నారు.ఇప్పుడు దానిని కొనసాగింపుగా కూటమి ప్రభుత్వం జీవోనీ విడుదల చేయడం చాలా దారుణమని దీన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఇప్పటికే సిపిఎస్ పై 20 సంవత్సరాల పోరాటం జరుగుతున్నా ప్రభుత్వాల్లో దీనిపై సరైన నిర్ణయం తీసుకోకపోగా రకరకాల జీవోలతో కాలం వెళ్లదీస్తున్నారని వారు విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి సిపిఎస్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్ కన్నయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ బాలకృష్ణ ,అధ్యక్షుడు కే రాజారావు, కార్యదర్శులు మేఘనా థ్ ,అప్పలస్వామి, శ్యాంసుందర్, యస్ రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**పలాస/మందస, జూలై 15, మేజర్ న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ మూడో వార్డు పెంటిభద్ర గ్రామంలో సోమవారం ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. సృష్టి ఐక్యత ఫోటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో నాలుగు జట్లు తలపడుతున్నాయి. ఆ యూనియెన్ అధ్యక్షులు తెప్పల చిట్టిబాబు, కార్యదర్శి రాజేష్, కోశాధికారి లోకేష్, అడ్మిన్ నందు, సీనియర్ ఫోటోగ్రాఫర్ గణేష్, హేంసుందర్, ఆనంద్, బాలు, చందు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కవిరాయన వలసలో పారిశుద్ధ్య నివారణకు చర్యలు



తెర్లాం, జూలై 15, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కవిరాయన వలస గ్రామ పంచాయితీ లో సోమవారం పారిశుద్ధ్య నివారణకు చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి తిరుపతి పంచాయతీ కార్యదర్శి వెన్నెల హరి ఆధ్వర్యంలో వీధి వీధికి కాలవాల్లో దోమల మందు పిచికారి చేయించి క్లోరినేషన్ జరిపించారు .అదేవిధంగా ఇంటింటికి వెళ్లి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రస్తుత సీజన్లో వైరల్ మలేరియా డెంగ్యూ డయేరియా వంటి వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని అందుకు జాగ్రత్తలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. అదేవిధంగా వేడినీళ్లు కాచి చల్లార్చి తాగాలని ఆహార నియమాలు పాటించాలని పలు రకాల సూచనలు అందించారు. ముఖ్యంగా తాగునీరు శుద్ధి చేసుకుని వాడాలని పౌష్టికాహారం తినాలని ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమీ టి వెల్నెస్ కేంద్ర ఆసుపత్రి వైద్య సిబ్బంది పీ కీర్తన ఏఎన్ఎం రామలక్ష్మి ఆశా వర్కర్లు జాగాన సత్యవతి ఆర్నెపల్లి విజయ కరణం పద్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బేబీ నాయన చొరవ తో కాలువ పనులు ప్రారంభం



బాడంగి, జూలై 15, మేజర్‌న్యూస్: మండలంలోని డొంకిన వలస రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న గోపినాథ్ పట్నాయకుని చెరువు వరద నీరు పోవటానికి రైల్వే స్టేషన్ ఎదురుగా పెద్ద కాలువ ఉండేది నూతనంగా నిర్మిస్తున్న రైల్వే లైను వలన ఆ కాలువ పూర్తిగా కప్పుడు పోయింది దీనివలన నాలుగు గ్రామాలకు ఆయా గ్రామాల పంట పొలాలు కు ముంపు ప్రమాదం ఉందని ఎమ్మెల్యే బేబీ నాయన మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు లు రైతులు ద్వారా తెలుసు కుని పరిశీలించిన వెంటనే మూడు రోజుల్లోనే కాలువ పునః నిర్మాణం పనులు ప్రారంభించారు దీంతో పాటు పింద్రంగివలస గ్రామం వద్ద నాలుగు ఖనాలు నిర్మాణం పనులను సోమవారం ఎమ్మెల్యే బేబీ నాయన చేతులు మీదుగా ప్రారంభించారు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే కాలువ సమస్యను పరిష్కరించినందుకు పలు గ్రామాల ప్రజలు రైతులు ఎమ్మెల్యే బేబీ నాయన ను అభినందించి హర్షం వ్యక్తం చేశారు టిడిపి పార్టీ అంటేనే రైతులు పక్షపాతి అని పలువురు రైతులు కొనియాడారు బొబ్బిలి రాజులు,తెంటు కుటుంబం ప్రజల సమస్యల్ని పరిష్కరించడం కోసమే పుట్టారు అని పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవి బాబు కార్యదర్శి ఎల్ సత్యం ఇరిగేషన్ అధికారులు, పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యులపై శాఖా పరమైన చర్యలు పిడి రాణి



సాలూరు, జూలై 15, మేజర్‌న్యూస్: సాలూరు ఐసిడిఎస్ అర్బన్ పరిధిలో అంగన్వాడి కార్యకర్త రాధా అక్రమ వసూళ్లు చేస్తుందని అంగన్వాడి కార్యకర్తలు విజయలక్ష్మి భారతి రాష్ట్ర మహిళా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణికి ఫిర్యాదు చేయడం జరిగింది మంత్రి ఆదేశాల ప్రకారము ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాణి సోమవారము మధ్యాహ్నం సాలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయములో అంగన్వాడీ కార్యకర్తలను విచారణ జరిపారు అనంతరము పిడి రాణి విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్త రాధ పై వచ్చేనా ఆరోపణలను సాలూరు పాచిపెంట అంగన్వాడీ కార్యకర్తలను విచారణ చేయడం జరిగిందని తెలిపారు దర్యాప్తు రిపోర్టును ఐసిడిఎస్ శాఖ ఉన్నత అధికారులకు నివేదికను పంపించడం జరుగుతుందని తెలిపారు పై అధికారులు సమగ్రమైన దర్యాప్తు జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు ఎంక్వైరీలో సాలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సి డి పి ఓ సత్యవతి సూపర్వైజర్స్ రెండు మండలాల అంగన్వాడి కార్యకర్తలు విచారణకు హాజరయ్యారు.

## విష్ణుమూర్తి అవతారంలో జగన్నాథుడు



నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్: నరసన్నపేట శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జగన్నాథ ఉత్సవాలలో భాగంగా విష్ణుమూర్తి గా జగన్నాధ స్వామిగా భక్తులకు దర్శనమిచ్చారు . భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని విశేషాలు అలంకరణలతో అలంకరించి పూజాధి కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు. స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న వందలాదిమంది భక్తులు.

## విద్యార్థుల్లో జీవన నైపున్యాల పెంపుకు సంకల్పం ప్రోజెక్ట్



బాడంగి, జూలై15, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం జిల్లా సంకల్పం ప్రోజెక్ట్ కోఆర్డినేటర్ కె. శ్రీనివాసరావు లైఫ్ స్కిల్స్ తరగతులు జరుగుతున్న తీరును పరిశీలించటానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6,7,8 తరగతుల విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంచటానికి నూతన జాతీయ విద్యావిధానంలో భాగంగా ప్రతీ పిల్లవానికి చదువుతో పాటు జీవన నైపుణ్యాలు చేకూర్చాలనే ప్రణాళికతో ఏపీ గవర్నమెంట్ ఎస్సీఆర్టీ మరియు మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సహకారంతో ఈ సంకల్పం ప్రాజెక్టును 3 సంవత్సరాల ప్రణాళికతో రూపొందించి మొదటి ఏడాది ఐదు లైఫ్ స్కిల్స్ ను 20 సెషన్స్ కరికులంలో నిర్వహించారు ఈ కార్యక్రమం రాష్ట్రంలో 1300 పాఠశాలలు మరియు మన విజయనగరం జిల్లాలో 50 పాఠశాలలో నిర్వహిస్తున్నారు రెండవ ఏడాదికి గాను రాష్ట్రంలో నూతనంగా 2600 పాఠశాలలను మన జిల్లాలో 100 పాఠశాలలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు ఈ జీవన నైపుణ్యాలను పాఠశాల స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయుడు, ఒక ఏక్టివ్ టీచర్ నిర్వహిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో పిడి బంగారునాయుడు, ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్



రామభద్రపురం, జూలై 15, మేజర్‌న్యూస్: మండలంలో సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రీవెన్స్ లను ప్రజలు వినియోగించుకోవాలని తాసిల్దార్ ఆకుల సులోచన రాణి కోరారు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ సెల్ ద్వారా వచ్చిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుగా తాసిల్దార్ సంప్రదించాలని వారి వద్ద సమస్య పరిష్కారం అవ్వను ఎడల జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ కు వెళ్లాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరమ్మ హౌసింగ్ ఏఈ వేలుగు ఏపీఎం రత్నాకర్ విద్యాశాఖ అధికారి తిరుమలరావు పీహెచ్ డాక్టర్ దిలీప్ కుమార్ వ్యవసాయ అధికారి వెంకటయ్య ఇది శాఖ అధికారులు పాల్గొన్నారు.

# భూస్వామి పై పోరు బాట పట్టిన ఆదివాసీలు

**- మా భూములు, ఇల్లు మాకు ఇప్పించండి ప్రభుత్వానికి వినతి- ఆదివాసుల ర్యాలీ, నినాదాలతో హొరెత్తిన మండల కేంద్రం - సంఘీభావం తెలిపిన ఎ.ఎస్.పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ.యోగి**



నరసన్నపేట/ జలుమూరు, జూలై 15, మేజర్‌న్యూస్: జలుమూరు మండలం మర్రివలస పంచాయతీ ఎస్టీ మాకివలస ఆదివాసీలు తమ భూముల రక్షణకై పోరుబాట పట్టారు.సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకుర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ఆదివాసీల భూములను కాపాడాలని ఆదివాసీల సాగు భూములకు రక్షణ కల్పించాలని పట్టాల మంజూరు చేయాలని నినాదాలు చేశారు.మా భూములు కాజేస్తున్న ఊన్న .సత్యనారాయణ గుప్తా వాళ్ళ తమ్ముడు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 114 ఎకరలు భూ రికార్డులు పై సిబి %డ% సిఐడి తో విచారణ జరిపించాలని నినాదాలు చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వరకు ధర్నా నిర్వహించి తాహాసిల్దార్ కు వినతి పత్రం అందించారు.ఈ ధర్నాను ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ.యోగి మాట్లాడుతూ ఎస్టి మాకివలస ఆదివాసీలకు రక్షణగా ఉంటూ వారు సాగు చేస్తున్న భూములకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వందల ఎకరాల భూములు ఉన్న భూస్వాములు లకు 1972 ల్యాండ్ సీలింగ్ చట్టం వర్తించదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు ఆదివాసీలు ప్రాంతంలో ఆదివాసీల అమాయకత్వం ఆసరాగా తీసుకొని పూర్వం నుండి ఇప్పుడు వరకు ఆదివాసీల భూములను దోచుకుంటున్నారని తప్పుడు రికార్డులు సృష్టిస్తున్నారని ఆదివాసీల అమాయకత్వాన్ని అలుసుగా చేసుకొని ఆదివాసులకు నిలువు నీడ లేకుండా చేస్తున్నారని వాబ.యోగి ఆవేదన చెందారు.నాలుగు తరాలుగా ఆదివాసులు సాగు చేస్తు భూములపైన కందులు జొన్నలు, రాగులు వరి పెసర మినుప వంటి పంటలు పండిస్తూ జీవిస్తున్నారు వారి యొక్క సాగు భూములపై ఎంతకాలం ఆటంకాలు లేవు వాళ్ళ తాతల నుండి తండ్రుల నుండి కుమారుల వరకు వంశపారంగా భూములు బదిలీ అవుతూ అనుభవిస్తున్నటువంటి ఈ భూములపై ఈరోజు మావి అని చెప్తూ సాగు భూముల్లో జె.సీ.బి పెట్టినటువంటి వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఆదివాసీలకు అండగా ఆదివాసి సంక్షేమ పరిషత్ నిలబడుతుంది దీనిపైన రాజీలేని పోరాటం చేస్తాం జిల్లా ఆదివాసి ప్రజానీకం అంతా మాకివలస ఆదివాసీలకు అండగా నిలబడతది అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఈ ఉద్యమం చేపడతామని వాబ.యోగి హెచ్చరించారు. తక్షణమే తాసిల్దార్ నుండి కలెక్టర్ వరకు రెవిన్యూ యంత్రాంగం స్పందించి ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ఆదివాసులకు న్యాయం జరపాలని వంకల మాధవరావు అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. అక్రమంగా వందలాది ఎకరాల భూములు కలిగినటువంటి ఊన.సత్యనారాయణ పై అతని యొక్క భూమిల పైన సిబిసీఐడి లతో విచారణ చేయించాలని గ్రామంలో ఆదివాసీ యువత పాపారావు, ఉత్తరయ్య, సోముశేఖర్,బొమ్మాలి. పావని, కళ్యాణి, ప్రసాద్, తదితరులు డిమాండ్ చేశారు.

**తహసిల్దార్ వివరణ**

ఎస్టీ మాకివలస గిరిజన కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు రెవెన్యూ యంత్రాంగం ఆదివారం కొలతలు వేసిందని, గిరిజనులు ఆందోళన చెందవలసిన విషయం లేదని, వారికి అనుకూలంగా ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు, రెవెన్యూ అధికారులు పరిశీలించి తగు న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు.

# శ్రీకాకుళం జిల్లాకు గరిమెళ్ళ పేరు పెట్టాలి

**-ప్రియాగ్రహారంలో ఘనంగా 131 వ గరిమెళ్ళ జయంతి**

**- గరిమెళ్ళ ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు కె.ఏ.ఎన్. భుక్త, బాడాన రాజు**



నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు స్వర్గీయ గరిమెళ్ళ సత్యనారాయణ 131 వ జయంతిని పురస్కరించుకుని ఆయన స్వగ్రామం ప్రియాగ్రహారంలో గరిమెళ్ళ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు కె.ఏ.ఎన్. భుక్త, బాడాన రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో పోరాటంలో సిక్కోలు కి స్థానం కల్పించిన గరిమెళ్ళ సత్యనారాయణ పేరు శ్రీకాకుళం కి పెట్టాలని డిమాండ్ చేశారు. గరిమెళ్ళ జయంతి,వర్ధంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు.గరిమెళ్ళ పుట్టిన ఈ నేల మీద పుట్టిన ప్రతి ఒక్కరు ధన్యజీవులమని వారు అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సింహాభట్ల నాగ కుమారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వర రావు లు మాట్లాడుతూ గరిమెళ్ళ పేరిట ఉన్న ఉన్నత పాఠశాల, కళాశాల లను అన్ని రకాలుగా అభివృద్ధికి సహకరించాలని కోరారు.సుదూరం నుండి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం బోరుభద్ర నుండి ప్రత్యేక బస్సు నడపాలని వారు కోరారుమాజీ సర్పంచ్ లావేటి కృష్ణా రావు మాట్లాడుతూ గరిమెళ్ళ పేరిట ప్రియాగ్రహారం లో శాఖా గ్రంధాలయం మంజూరు చేయాలని కోరారు.గరిమెళ్ళ ట్రస్ట్ సభ్యులు ఐ. గణపతి రావు మాకొద్దీ తెల్లదొరతనం పాట పాడి వినిపించారు. ఇంటర్,పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు సీపాన అనూష, దుద్దు భార్గవి, బూరెల్ల నవ్య,టి.రోహిణి లకు ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ ట్రస్ట్ అధ్యక్ష,కార్యదర్శులు కె.ఏ. ఎన్. భుక్త,బాడాన రాజు, మాజీ సర్పంచ్ లావేటి కృష్ణా రావు, సభ్యులు దుబ్బ కోటేశ్వర రావు, ఐ. గణపతి రావు,మద్దు అప్పల రాజు, రామారావు, మద్దు అప్పయ్య,కళాశాల ప్రిన్సిపాల్ నాగకుమారి ,ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వర రావు,నాగేంద్ర, గోపి, ధనుంజయ రావు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పండ్ల తోటలు పెంపకం తో రైతులకు ఆర్థికాభివృద్ధి

**మొక్కలు నాటే కార్యక్రమంలో స్పష్టం చేసిన ఎమ్మెల్యే గోవిందరావు**

కొత్తూరు, జులై15, మేజర్‌న్యూస్: కొత్తూరు మండలం మహాసింగి ఆర్ ఆర్ కాలనీ లో సర్పంచ్ పుచ్చ అప్పారావు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యన్ ఆర్ ఇ జి యస్ పథకం క్రింద ప్రభుత్వం అమలు చేస్తున్న పండ్ల మొక్కలు నాటే పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని, వాటిని చనిపోకుండా సంరక్షించుకొని వాటి ద్వారా ఆర్థికాభివృద్ధి పొందాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం రైతుల శ్రేయస్సు ని విస్మరించిందని అన్నారు.రైతు సంక్షేమం దృష్టి లో పట్టుకొని కూటమి ప్రభుత్వం సాగుతోందని అన్నారు. అంత ముందు ఆర్ ఆర్ కాలనీలో కురుస్తున్న వర్షం లో గ్రామస్తులు ఎమ్మెల్యే గోవింద రావును ఊరేగించారు. వంశధార నిర్వాతులకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్థానని ఎమ్మెల్యే అన్నారు. యన్ ఆర్ ఇ జి యస్, పీఓ హేమలత మాట్లాడుతూమండలంలో43 పంచాయితీ లలో 7630 పండ్ల మొక్కలు పంపిణీ చేస్తున్నామని, నాలుగు రకాల పండ్ల మొక్కలు ఎకరానికి 70 వంతున సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. వీటి రైతులు వినియోగించుకొవాల్లన్నారు.కార్యక్రమ లో యంపిడిఓ పి తివిక్రమ్ కూడ



మొక్కలను నాటడం లాంచనంగా చేపట్టారు. సర్పంచ్ పుచ్చ అప్పారావు, లోతుగెడ్డ ఇందిరాం, మాతల గాంధీ, హిరమండలం దేశం నేత ఏళ్ల నాగేశ్వరరావు,ఎద్దు దాసు నాయుడు, టొంపల తిరుపతి రావు,ఆగతముడి మాధవరావు, అరుబోలు దశరథరావు, ఎద్దు కన్నం నాయుడు పడాల వెంకట కృష్ణ, వలురౌతు పోలీనాయుడు, వావిలిపల్లి వెంకట రమణ, కోయిలాపు శ్రీనివాసరావు, అదపాక శంకర రావు సమ్మాన ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# శివార ప్రాంతాలకు సాగునీరే లక్ష్యం

**- యుద్ధ ప్రాతిపదికన కాలువల్లో పూడిక తీత పనులు - గత ప్రభుత్వం ఐదేళ్ల నిర్లక్ష్యం నేటి దుస్థితికి కారణం - తాత్కాలిక పనులతో రైతులకు ఇబ్బంది లేకుండా నీటి సరఫరా**



నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్: శివార ప్రాంతాలకు సాగునీరే లక్ష్యంగా, అధికారంలోకి వచ్చినట్టు నుండి యుద్ధ ప్రాతిపదికన కాలువ కూడిక తీత పనులు చేపట్టి, రైతుకు సాగునీరు అందించేందుకు సోమవారం నీటిని విడుదల చేసిన శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. జలుమూరు మండలం పెద్దదూగం దగ్గర 24 ఎన్బిసి బ్రాంచ్ కెనాల్ ఎల్ .ఎం .సి (లెఫ్ట్ మెయిన్ కెనాల్)ఎడమ కాలువ వద్ద సాగు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాలువలు నిర్లక్ష్యానికి గురి అయ్యాయని ఈ ఏడాదికి వాటిని తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి 36 వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. పోలాకి నరసన్నపేట జలుమూరు మండలాలకు ఈ కాలువ ద్వారా సాగునీటిని అందించేందుకు అధికారుల సహకారంతో చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం శివారు ప్రాంతం వరకు నీరు అందేందుకు రైతులు సహకరించాలని, ఇప్పుడు విడిచిపెట్టిన నీటితో చెరువులను నింపి భవిష్యత్తు అవసరాలకు ఉపయోగించాలని శాసనసభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ ,వెలమల రాజేంద్ర ,బగ్గు గోవిందరావు ,మెండ రాంబాబు ,గుండ మన్మధరావు ,కింజరాపు సత్యనారాయణ , పంచిరెడ్డి రామచంద్రరావు ,పిరియా వెంకట్రావు , తర్ర బలరాం, తుమ్మనగారి సతీష్ , దేవా, బుద్దల సందేష్ , వంశధార అధికారులు డిఈ శ్రీహరి, ఎ .ఈ లు సురేష్ , శ్యామల రావు మరియు సిబ్బంది, రైతులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల షెడ్ లబిల్లులు కోసం రైతులు ఎదురు చూపులు

వంగర, జూలై 15, మేజర్‌న్యూస్: మండలంలో (పశువుల) గోకులాల షెడ్ బిల్లులు కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.గతంలో నిర్మించిన గోకుల షెడ్ లకు బిల్లులు చెల్లించక రైతులు తీవ్ర ఆందోలన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో29 గ్రామ పంచాయతీల్లో సుమారుగా 150 వరకూ గోకులం షెడ్లు నాడు తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో 2018-19 లో నిర్మించారు.అప్పట్లో మంజూరైన ఈమండలం నకు ఈ షెడ్ లుమంజూరు కావటం, రైతులువాటిని పూర్తి చేసినప్పటికీ బిల్లులు కాక రైతులు ఇంతవరకూ చెల్లించక పోవటం రైతులుఇబ్బందులు ఆశ, నిరాశతో ఉన్నారు.ఇందులో కొన్ని గ్రామాల్లో కొంత మంది రైతులకు మొదటి బిల్లులు చెల్లింపులు చేశారు. అనంతరం ప్రభుత్వం మార టంతో గోకులం షెడ్ కు పూర్తిగా బిల్లులు నిలిపివేశారని రైతులు మండి పడుతూ వస్తున్నారు. నాడు ఒక్కొక్క షెడ్ కు 60 వేలువంతున బిల్లులు కొన్నింటికి చెల్లించి,కొన్ని గోకులం షెడ్ లకు పూర్తిగా బిల్లులు చెల్లించక రైతులు ఆందోలనచెందుతున్నారు.మండలం ఒక్క మగ్గూరు రెండుగ్రామాల్లో చూసుకొంటె 8వరకూషెడ్ లునిర్మించారు. నాడు ఒక్కొక్క షెడ్ నిర్మాణంనకు రూ.1.50 యలు అంచనావ్యయంతో మంజూరు కావటంతో, మంజూరైన మేరకు ఈ గోకులం షెడ్ లను పూర్తి చేశారు. ఇపుడురాష్ట్రం లో తెలుగు దేశం పార్టీ, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అధికారం చేపట్టటంతో రైతుల్లోఆశలు మొదయ్యాయి.బిల్లులు కోసం షెడ్ లు నిర్మించిన రైతులు ఎదురు చూస్తున్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో అధికార ప్రభుత్వం షెడ్ల నిర్మాణం నకు గ్రీన్ సిగ్నల్ఇచ్చారు. ఈ మేరకు రైతులుషెడ్ లు కోసం,యాదవులు గొర్లు షెడ్ లురాష్ట్రవ్యాప్తంగాపశు



పోషకులనుప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఓ ప్రకటన లో తెలిపారు. పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం కింద పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల షెడ్ల నిర్మాణానికి అర్హులందరికీ రాయితీలు అందిస్తామని వెల్లడించారు. పశువుల షెడ్లకు 90 శాతంరాయితీతో గరిష్ఠంగా రూ.2.30లక్షలు, గొర్రెలు/మేకల షెడ్లకు 70వేలు రాయితీతో రూ.2.30లక్షలు కోళ్ల షెడ్లకు 70వేల రాయితీతో రూ.లక్షా32వేల వరకు విలువైన యూనిట్లు మంజూరు చేస్తామని, రాయితీ పోగా, మిగతా విలువను లబ్ధిదారులు భరించాల్సి ఉంటుందని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో త్వరలో అన్ని జిల్లాల్లో ఈ పథకం అమలు చేయనున్నట్లు సంబంధిత మంత్రి వివరించిన విషయంవిధితమే.

## పాడి పశువులకు పశుగ్రాసం ఎంతో అవసరం



తెర్లాం, జూలై 15, మేజర్‌న్యూస్: పాడి పశువులకు పశుగ్రాసం ఎంతో అవసరమని అందుకు పాడి రైతులు విధిగా పశుగ్రాస విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని డాక్టర్ జై నరేంద్ర పిలుపునిచ్చారు. సోమవారం చుక్క వలస గ్రామంలో గత ఏడాది పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేసిన పశుగ్రాసపొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులకు పశుగ్రాసం వాడితే అధిక పాల ఉత్పత్తి పెరుగుతుందనీ అందుకు పాడి రైతులు పశుగ్రాస విత్తనాలు జల్లి పశుగ్రాసాన్ని పెంచుకోవాలని సూచించారు. పాడి పశువులకు అనేక రకమైన పుష్టి పాలిస్తావుడు మినప పెసర పొట్టులతోపాటు పశుగ్రాసాన్ని అందిస్తే మరింత పాల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. అందుకు ప్రభుత్వం రాయితీపైన పశుగ్రాస విత్తనాలను అందిస్తుందని వాటిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు .కార్యక్రమంలో ఆయనతోపాటు వి హెచ్ఎ చే పే నరామినాయుడు పశువైద్యసిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ మిలీనియం నూతన కార్యవర్గం

**- సేవా తత్పరతతో ముందుకు సాగండి: లైన్స్ క్లబ్ ప్రతినిధులు**

**- లైన్స్ క్లబ్ మిలీనియం నరసన్నపేట ప్రెసిడెంట్ గా రమణ సాహూ**



నరసన్నపేట, జూలై 15, మేజర్‌న్యూస్: నరసన్నపేట లయన్స్ క్లబ్ మిలీనియం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని స్థానిక మేఘన కన్వెన్షన్ హాల్లో ఆదివారం నిర్వహించారు. నరసన్నపేట లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గా రమణ సాహూ, వైస్ ప్రెసిడెంట్ పట్నాన నాగేశ్వరరావు, సెక్రటరీగా కలివరపు సాయిరాం, ట్రెజరర్ కోరాడ వైకుంఠ రావు( బుజ్జి ), జాయింట్ సెక్రటరీగా పొట్నూరు రమేష్, ఇతర క్లబ్ మెంబర్స్ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమానికి లైన్స్ క్లబ్ ప్రతినిధులుహాజరయ్యారు. లైన్స్ క్లబ్స్ లో సభ్యత్వాన నమోదు చేసుకున్న కాసిన రమేష్, పాగోటి రామకృష్ణ, తంగుడు అరుణదీప్, గుడ్ల శ్రీకర్, సూరపు కృష్ణారావు, పొన్నాన గుర్నాథరావు . లైన్స్ క్లబ్ ప్రతినిధులువివిధ రంగాల్లో సేవా తత్పరితతో ముందుండాలని, సామాజిక స్పృహసేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యంలైన్స్ క్లబ్ కి ఉద్దేశమని లైన్స్ క్లబ్ ప్రతినిధులు అన్నారు. ఈ కార్యక్రమానికిలైన్స్ క్లబ్, పీఎంజేఎఫ్ కౌన్సిల్ చైర్పర్సన్, డి ఎస్ ఎస్ వి వర్మ, సెకండ్ వైస్ డిస్ట్ గవర్నర్ కె. వి సుబ్బరాజు, రీజనల్ చైర్పర్సన్ వి వి రంగనాథ్, జోన్ చైర్ పర్సన్ శోభారాణి ముఖ్య అతిథులుగా పాల్గొని క్లబ్ సభ్యుల విధులు, బాధ్యతలు తెలియజేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. లైన్స్ ప్రతినిధుల బాధ్యతలు తెలియజేసి,సామాజిక సేవా కార్యక్రమాలు తమవంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి పూర్వపు లైన్స్ క్లబ్ కార్యవర్గము, సభ్యులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లోకం మాధవిని సత్కరించిన పవన్ కళ్యాణ్



పూసపాటిరేగ, జూలై 15, మేజర్‌న్యూస్: నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవిని జనసేన పార్టీ చీఫ్, ఉప ముఖ్యమంత్రి అయిన పవన్ కళ్యాణ్ కేంద్ర పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో పోటీ చేసిన 21 ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల్లో గెలవడంతో వారందరికీ పవన్ కళ్యాణ్ ప్రత్యేక సమావేశంలో ఏర్పాటు చేసి వారందరినీ సత్కరించారు.అందులో భాగంగా నెల్లిమర్ల ఎమ్మెల్యేగా గెలుపొందున లోకం మాధవిని కొణిదల పవన్ కళ్యాణ్ ఘనంగా సత్కరించారు. అనంతరం గెలిచిన ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలకు పవన్ కళ్యాణ్ కీలక ఉపన్యాసం ద్వారా దిశా నిర్దేశం చేశారు. వారసత్వ రాజకీయాలకు దూరంగా ఉండాలని, ప్రజలు ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన వారందరికీ ప్రజాసేవ చేయాలని ఈ సందర్భంగా అన్నారు.

**రామభద్రపురం మండలంలో పసికందుపై**

## అత్యాచారం చేసిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి

**ఐద్వా జిల్లా అధ్యక్షులు కే.పుణ్యవతి**




రామభద్రపురామ, జూలై 15, మేజర్‌న్యూస్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) మరియు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రామబద్రపురం లో స్థానిక గాంధీ బొమ్మ జంక్షన్ దగ్గర మానవహారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఢిల్లీ నుంచి గల్లి వరకు చిన్న పెద్ద అని తేడా లేకుండా మహిళలు పై అనేక రకాలుగా దాడులు పెరిగిపోతున్నాయని ఆమే అన్నారు. పట్టణ కేంద్రాల్లో మహిళపై అధికంగా దాడులు జరుగుతున్నాయి అనుకుంటే ఆ యొక్క ఆనవాయితీని గ్రామాల్లో కూడా మానవ మృగాలు ఆ రకంగా రెచ్చిపోతున్నారని ఆమే అన్నారు యువత చెడు అలవాట్లకు బానిస అయిపోయి మహిళలు జీవితాలు నాశనం చేస్తూ యువత యొక్క జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని పసికందుపై అత్యాచారం చేసిన మానవ మృగాన్ని ఫోక్స్ నిర్భయ చట్టాల కింద కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు లేనియెడల అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాంబద్రపురం మండల కార్యదర్శి బలస.శ్రీను అంగన్వాడి నాయకులు సత్యవతి, రాధా .పందు లక్ష్మీ.రమణి.రమ.నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## మహిళలు పిల్లల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తహసిల్దార్



లక్కవరపుకోట, జూలై 15, మేజర్‌న్యూస్: సమాజములో ప్రభుత్వ ప్రవేటు ప్రదేశాలలో కార్యాలయంలో పని చేసే మహిళలు అలాగే ఆడపిల్లలు పై ఎవరైనా లైంగిక వేధింపులు అఘాయిత్యాలకు పాల్పడితే ప్రస్తుతం మారిన చట్టాలు ప్రకారం కఠిన శిక్షలు తప్పవని ఎల్ కోట మండల తహసీల్దార్ ప్రసాధ రావు సోమవారం ఎంపీడీఓ కార్యాలయం లో ఐ సి డి ఎస్ అధ్వర్యంలో నిర్వహించిన మహిళలపై లింగిక దాడులు పై 100 రోజులు అవగాహనా సదస్సులో ముఖ్య అతిధి గా ఆయన పాల్గొని మాట్లాడుతూ 1860 కి ముందు వున్న చట్టాలను సవరించి మహిళల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా తెచ్చిన చట్టాల ప్రకారం ఎవరైనా మహిళలు పిల్లల పై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన శిక్షలు అనుభవించ వలసి ఉంటుందన్నారు అనాదిగా మహిళల పై దాడులు జరుగుతూనే ఉన్నాయని చిన్నపిల్లల జీవితాలను కామాంధులు చిదిమేస్తున్నారని ఈ ధోరణి మారాలని మహిళలు కూడా మనుషులే మనతో వారికీ స్వేచ్చగా జీవించే హక్కు ఉందని మహిళలు లేకుంటే ఈ సృష్టే ఉండదని ప్రతి ఒక్కరు ఈ విషయం గుర్తించి వారికీ రక్షణ గా నిలవాలన్నారు ఐ సి డి ఎస్ అధికారిని మాట్లాడుతూ ప్రభుత్వము మహిళల బాలికల రక్షణ కోసం వచ్చిన కొత్త చట్టాలు మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహనా కల్పించేందుకు 100 రోజుల ప్రోగ్రాం తెచ్చారని ప్రతి ఆఫీస్ స్కూల్ కాలేజీ అలాగే గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు ఈ కార్యక్రమం లో ఇంచార్జి ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు ఎం ఈ ఓ కూర్మారావు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీటి పథకంలో బ్యాక్టీరియా




**రావికమతం, జూలై 15, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం బీసీ కాలనీలో ఉన్న రక్షిత మంచినీటి పథకం లో బ్యాక్టీరియా ఉందని నిర్ధారణ అయిందని ఈవో పిఆర్డి విజయలక్ష్మి తెలిపారు మండల కేంద్రంలో గత వారంలో పలువురకు అతిసారా వ్యాధికి గురైన విషయం తెలిసిందే అన్నారు. ఏ కారణంచే ఈ వ్యాధి వ్యాప్తి చెందిందని కనుగొనేందుకు మండల కేంద్రంలో వివిధ త్రాగునీటి వనరులు లో నీటి శాంపిళ్ళ ను ఈనెల 10న ప్రయోగశాలకు పంపెమన్నారు.. వీటిని పరిశీలించిన ల్యాబ్ బీసీ కాలనీలో ఉన్న రక్షిత మంచినీటి పథకం లో ఇంకోలై బ్యాక్టీరియా ఉందని ధృవీకరణ అయిందన్నారు.. ఈ మేరకు ట్యాంకను బ్లీచింగ్ తో వరుసగా పది రోజులు శుభ్రం చేసిన తర్వాతే త్రాగునీటి సరఫరా పునరుద్దించాలని ఆదేశాలు జారీ చేసే మన్నారు. అలాగే కంచిపాటి వారి వీధిలో జి చిలకమ్మ, ఎస్సీ కాలనీలో ఐ.నూకాలమ్మ, బీసీ కాలనీ లో జి. పైడితలమ్మ సొంత ఇంటి చేతి పంపులో కూడ కొద్దిపాటి బ్యాక్టీరియా ఉన్నట్లు గుర్తించమన్నారు. ఈ నీటిని వాడకూడదని సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేశామని విజయలక్ష్మి తెలిపారు.

## గొండు శంకర్‌ను కలిసిన దంత తేదేపా నాయకులు



**కోటబొమ్మాళి, జూలై 15, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం శాసన సభ సభ్యులు గొండు శంకర్ రావుని దంత టీడీపీ సీనియర్ నాయకులు చల్ల సింహాచలం (సివిల్ కాంట్రాక్టర్), పలువురు నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం నగర పాలక సంస్థలో గుత్తేదారుల సమస్యల గురించి వివరించి, వారి సమస్యలను తీర్చాలని విన్నవించడం జరిగింది. దానికి శాసన సభ సభ్యులు గొండు శంకర్ సానుకూలంగా స్పందించి అధికారులు మరియు గుత్తేదారులతో కలిసి మీటింగ్ పెట్టి సమస్యలను పరిస్కారించుకుందామని హామీ ఇవ్వడం జరిగింది.

## అచ్చెన్నను కలిసిన కొత్త ఎస్పీ మహేశ్వరరెడ్డి



**కోటబొమ్మాళి, జూలై 15, మేజర్‌న్యూస్:** ఇటీవలే శ్రీకాకుళం జిల్లాకు కొత్తగా ఎస్పీ (సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్) గా బాధ్యతలు స్వీకరించిన కె. వి. మహేశ్వరరెడ్డి సోమవారం రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని శాంతి భద్రతలు సక్రమంగా నిర్వర్తించాలని, అలాగే రోడ్డు ప్రమాదాలు తగ్గిం చేందుకు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు, సలహాలు మంత్రి అచ్చెన్నాయుడు ఎస్పీకి సూచించారు. ఈయనతోపాటు టెక్కలి డీఎస్పీ బాలచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## క్షేత్ర సహాయకుల సమస్యలు పరిష్కరించాలి



**మెలియాపుట్టి, జూలై 15, మేజర్‌న్యూస్:** ఉపాధి క్షేత్ర సహాయకుల సమస్యలు పరిష్కరించాలంటూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు మెలియాపుట్టి మండలానికి చెందిన ఉపాధి క్షేత్ర సహాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం మెలియాపుట్టి మండలం జలక లింగపురం గ్రామంలో ఎమ్మెల్యేకు క్షేత్ర సహాయకుల సంఘం కలిసి సమస్యలు చెప్పారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలని, పదోన్నతి కల్పించాలని సచివాలయ వ్యవస్థలో భాగస్వాములను చేయాలని కోరారు. తమ సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు ఫీల్డ్ అసిస్టెంట్లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వరరావు, శ్రీరామ్ చాణుక్య ,భాస్కరరావు, శ్రీనివాసరావు, శేషగిరిరావు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## శ్రీకాకుళం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కె.వి.మహేశ్వర రెడ్డి, ఐపీఎస్



**శ్రీకాకుళం, జులై 15, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ కే.వీ మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ గారు ముహూర్త సమయం 12:20 గంటలకు ఎస్పీ గారి చాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో ముందుగా జిల్లా ఆర్మ్ పోలీస్ సిబ్బంది ఎస్పీ గారికి గౌరవ వందనం సమర్పించారు. ముందుగా అర్చకులు వేద మంత్రాలు,పూర్ణకుంభం, మంగళ వాయిద్యాలుతో ఆహ్వానించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో అదనపు ఎస్పీలు జి.ప్రేమ్ కాజల్, వి.ఉమామహేశ్వర రావు అదనపు ఎస్పీ డి.గంగాధర్ గారు, పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది, కార్యాలయ సిబ్బంది మరియు పోలీసు అసోసియేషన్ సభ్యులు ఎస్పీ గారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందచేసారు.

## మెట్టూరు బిట్ 3లో వర్షాలు కోసం అఖండ జ్యోతి హెూమం



**కొత్తూరు, జులై 15, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం వంశధార నిర్వాసిత గ్రామమైన మెట్టూరు బిట్ 3 లో వర్షాలు కోసం సోమవారం అఖండ జ్యోతి హెూమం నిర్వహించారు. సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు అఖండ జ్యోతి హెూమం నిర్వహించారు. మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితి ఏర్పడం తో 24 గంటలు కాలం ఏక ధాటిగా గ్రామస్తులు భవత్ సంకీర్తన లు భక్త బృంధాలు ప్రార్ధనలుచేశారు. ఈ అఖండ హెూమం దర్శించు కోడానికి చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు చేరుకొని జ్యోతిని దర్శించు కొన్నారు.

## పశు వైద్య అధికారిని నియమించాలి



**మెలియాపుట్టి, జులై 15, మేజర్‌న్యూస్:** గడిచిన అయిదు సంవత్సరాలుగా మెలియాపుట్టి మండల కేంద్రంలో పశు వైద్యాధికారి లేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు గురయ్యారని మండల తెలుగు యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ మెలియాపుట్టి మండల కేంద్రంలో పశువైద్యశాలలో పశువైద్యులు లేకపోవడం వల్ల వైద్యం అందక వ్యాధులతో పశువులు చనిపోవడం వల్ల పాడి రైతులు ఆర్థికంగా చాలా నష్టపోయారన్నారు. గత ప్రభుత్వంలో పశు వైద్య అధికారి నియమించాలని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన ఎవరు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తాసిల్దార్ జానికమ్మకు మీకోసం కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు . ఆయనతో పాటు దుక్క జోగారావు, టిడిపి నేతలు ఉన్నారు.

# సెల్ టవర్ వల్లక్యాన్సర్ వ్యాధులు వస్తున్నాయి

### కొండ చాకరాపల్లి గ్రామస్తుల ఆందోళన



**వంగర, జూలై 15, మేజర్‌న్యూస్:** కొండచాకరా పల్లి గ్రామంలో సెల్ టవర్ ను వెంటనే తొలగించాలని ఆగ్రా మప్రజలు పెద్ద ఎత్తున తీవ్ర ఆందోళన చేపట్టారు. సోమవార నాడు గ్రామస్తులు అందరూ ఏకమై సెల్ టవర్ వద్ద చేరుకొని ఆందోళన మద్య పలు నినాదాలు చేసి టవర్ ను వెంటనే తొలగించాలని ఆందోళన చేపట్టారు. సెల్ టవర్ రేడియేషన్ వల్ల ఇప్పటికే సుమారుగా 40మంది వరకూ మరణించారని, గ్రామంలో మరో15 మంది వరకూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. కిడ్నీ వ్యాధులు, కిడ్నీ క్యాన్సర్,చర్మవ్యాధులుతోనూ, చిన్న పిల్లలకు చర్మవ్యాధులు,అనేకరక, రకాల వ్యాధులు తో గ్రామస్తులుఇబ్బంధులు పడుతున్నారనీ ఆ గ్రామస్తులు,మెడికల్ సిబ్బంది ఆందోళనలో కొట్టు, మిట్టాడుతూ ఈ రోజు ఉదయం నుండి సాయంకాలం వరకూ ఆందోళన, నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు. సెల్ టవర్ రేడియేషన్ వల్లప్రజలకు అనేకరకాల వ్యాధులు సంభవించిప్రజలు మరణిస్తుండ టం వల్ల టవర్ ను వెంటనే తొలగించాలని,లేనిఎడల తామే సెల్ టవర్ ను తొలగిస్తామని నిర్వాహకులుపై మండిపడుతున్నారు. ఇల్ల మద్యన ఉన్నటువంటి టవర్ వల్ల మరిన్ని మరణాలు గ్రామంలో సంబ వించక ముందేసెల్ టవర్ నుతొలగించాలని పెద్ద ఎత్తున మహిళలు, పురుషులు ఏకమై ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ టవర్ తొలగించేవరకూ టవర్ ముందు ఆందోళన,నిరసన కార్యక్రమా లు చేపట్టటం జరుగు తుందని హెచ్చరించారు. టవర్ తొలగించేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. తొలగించక పోతే గ్రామస్తుల మొత్తం వ్యాధులతో బాధపడుతూ మరణానికి గురికావలసి ఉంటుందని వైద్యనిపుణులుచెబుతున్నారని వారు ఆందోళనలో వివరించారు. రేడియేషన్ వల్ల నరాలబలహీనత వల్ల అవయవాలు పనిచేయటం లేదని నేరుగా ఏ ఎన్ ఎం మీడియాకి తేపటం తో ఈ టవర్ వల్ల ఎంతప్రమాదమో ప్రత్యేకంగా చెప్పనక్కరేదు. ఈ కార్యక్రమం నకు పోలీసుసిబ్బంది హాజరు కాగా, గ్రామంలో అధికార, అనధికార పార్టీల కుచెందినపెద్దలు, సర్పంచ్, ఎంపీటీసీలు చిన్నలు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# గ్రామంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### పంచాయతీ సెక్రటరీకి జనసేన నాయకులు ఫిర్యాదు

**వంగర, జూలై 15, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని ఎం.సీతా రాంపురంలో ప్రజలకు ఇబ్బందులు కలిగే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జనసేన నాయకులు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీకి ఫిర్యాదుచేశారు. ముఖ్యంగా గ్రామంలో గల వీధి దీపాలు వెలిగటం లేదనీ, కొన్ని వీధుల్లో విద్యుత్ స్థంభాలు కూడా వాలిపోతూ ప్రమాధకరపరిస్థితిలో ఉన్నాయనీ వారు అందులో పేర్కొన్నారు. అంతే కాకుండా గ్రామంలో మురికి కాలువలులో నీరు రోడ్లు మీదుగా పారుతున్నప్పటకీ పట్టించుకోవటం లేదనీ, కాల్వలు పూడికలుతో నిండి పోయి నప్పటికీ సర్పంచ్ కానీ, సంబందిత అధికారులు పట్టించుకోవటం లేదని ఆయన పేర్కొన్నారు. వీటినిపట్టించుకోక పోవటానికి కారణం తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు. పంచాయతీ నిధులుతో వీటిని చేపట్టకపోవటానికి కారణాలు తెలిపాలనీ వారు డిమాండ్ చేశారు. ముఖ్యంగా వీధిదీపాలు వెలగక రాత్రి వేళలో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అంతే కాకుండా వాలిన కరెంటు స్తంభాలను సరిచేసి,గ్రామంలోప్రజలకు ఇబ్బందులు లేకుండాచూడాలని వారు కోరారు. అంతే కాకుండాకాల్వల్లో పూడుకలు తో నిండిపోయి రోడ్లు మీదుగా మురుగు నీరు నిత్యం పారుతున్నప్పటకి,పూడుకలను గత కొన్ని నెలలుగా తొలగించలేదని,వెంటనే పూడి కలనుతొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని వారు డిమాండ్ చేశారు. మురుగు నీరు రోడ్డు మీద నుండి పారటంవల్ల దోమల బెడద ఎక్కువై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సీజన్ లో సీజనల్ వ్యాధులు వచ్చేప్రమాదముందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ ప్రతినిది పనితీరు సక్రమంగా లేదని ఆ ఫిర్యాధులో పేర్కొన్నారు. గ్రామంలో గల ఈసమస్యలు పై ఆగ్రామ సర్పంచ్ ప్రతినిధిని సంప్రదించగా, కాల్వల్లో పూడికలు తొలగిస్తే ఎం బుక్ రికార్డింగ్ అవ్వదనీ,ప్రస్తుతం నిధులు గ్రామ పంచాయతీలోలేవని తెలిపారు. ఈ సమస్యలు పై ఆ గ్రామ పంచాయతీ సెక్రటరీ జాడ వర్షాలు నాయుడునుసంప్రదించగా కాల్వ పనులు చేస్తే ఎం.బుక్ రికార్డింగ్ కు ఇబ్బంది లేదనివివరించారు. ఈ ఫిర్యాదులో సమస్యలను గ్రామ సర్పంచ్ దృష్టిలో పెట్టి సమస్యలు పరిష్కరించ టానికి అవసరమైన చర్యలు చేపట్ట నున్నట్లు చెప్పారు.

# ఫిర్యాదుల పరిష్కరానికి చిత్త శుద్ధి తో పని చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**సీతంపేట,జూలై 15, మేజర్‌న్యూస్:** ఫిర్యాదుల పరిష్కరానికి చిత్త శుద్ధి తో పనిచెయ్యాలని,స్థానిక వనరులు ఉపయోగించి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమాన్ని పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి వి వి రమణలతో కలసి ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వినతులను సోమవారం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, సీతంపేట ఇంచార్జి ఐటిడిఎ పథక సంచాలకులు సి. విష్ణు చరణ్,పాలకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.వి. రమణతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. 142 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమ్యూనిటీ ఆధారిత అవసరాలపై ఎక్కువ అర్జీలు అందుకున్నట్లు చెప్పారు. సిసి రోడ్లు, రక్షణ గోడలకు ఎక్కువగా ఉన్నాయని వాటితో పాటు ఆసుపత్రి సేవలు, ఎన్ఆర్ఇజిఎ పనులు తదితరాలు ఉన్నాయని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. పనులను పూర్తి చేయడానికి, గ్రామ స్థాయి వనరులు మరియు ప్రజల సేవలను వినియోగించు కోవాలని తద్వారా పనులు త్వరగా కార్యరూపం దాల్చుతాయని ఆయన తెలిపారు. ఇంజినీరింగ్ పనులన్నింటినీ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సమన్వయం చేయాలని తెలిపారు. ఆసుపత్రిలో సదరం సర్టిఫికెట్ లకు వెళ్లేందుకు కూపన్లు జారీ చేసేందుకు గ్రీవెన్స్ వద్ద సదరం కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. టెట్, డిఎడ్, బిఎడ్ అభ్యర్థులకు కోచింగ్ ఇచ్చుటకు ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులను గుర్తించి శిక్షణ ఇవ్వవచ్చని తెలిపారు. సంతలు వద్ద విశ్రాంతి స్థలాలను, విద్యుత్ దీపాలు , తాగు నీరు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, సీతంపేట, కుసిమి నుంచి ప్రారంభించాలని ఆదేశించారు. విద్యార్థికి పాఠ్యాంశాల్లో



హ్యాండ్ వాష్‌ను భాగం చేయాలనీ, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. డిప్యూటీ డీఈవో వాటిని పరిశీలించి నివేదిక సమర్పించాలని తెలిపారు. పాఠశాలల్లో పనితీరు ఆధారిత సూచిక ఉండాలని సూచించారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం, బరువు తక్కువగా ఉండకూడదని, ఐసీడీఎస్ పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ,జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి.డి.రామచంద్రరావు జిల్లా ప్రణాళికా అధికారి పి.వీర రాజు, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, డి.ఆర్.డి.ఏ పి.డి వై. సత్యం నాయుడు, జిల్లా విద్యా శాఖాధికారి జి.పగడాలమ్మ, జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి ఎం వి ఆర్ కృష్ణాజీ, ఐటీడీఏ ఏపిఓ జి చిన బాబు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సుజల స్రవంతిప్రాజెక్టులు పూర్తికి కావాల్సిన నిధులుకుప్రభుత్వానికి తెలపండి

### రాష్ట్ర రైతు సంఘనాయకులు గ్రీవుయెన్స్‌లో కలెక్టర్‌కు వినతి

**విజయనగరం/ వంగర, జూలై 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రైతు సంఘనా యకులు సోమవారం నాడు విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు గ్రీవెన్స్ ల్లో బాబు జగ్జి వన్ రామ్ ఉత్తరాంధ్ర సుజలస్ర వంతి సాధనసమితి రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి బుడితి అప్పల నాయుడు ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రం అందజేశారు. బాబు జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పనులు విజయనగరం శ్రీకాకుళం జిల్లాలో జరిపించుటకు,ఉమ్మడి జిల్లాల్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులుమం జూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉత్తరాంధ్ర అందులోనూ విజయనగరం శ్రీకాకుళం జిల్లాల ప్రజల జీవన ప్రమాణాలు వలసల బ్రతుకులు, అత్యంత వర్షపాతం 1050 మిల్లీమీటర్ కలిగి,కావలసినన్ని నదులు ఉన్నప్పటికీ 20-25 ఏళ్ల గడుస్తున్న ఏ ఒక్క ప్రాజెక్టు పనులను పాలకులుపూర్తి చేయలేదన్నారు. తోటపల్లి 2004వ సంవత్సరంలో ప్రాజెక్ట్ పనులు ప్రారంభమై నేటికి 40 వేల ఎకరాలకు మించి సాగునీరు ఇవ్వలేకపోతోందన్నారు. ఈ ప్రాజెక్టు వాస్తవ సాగు 1,35,000 ఎకరాలుకాగా, ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి ఇంకెన్నాలు కావాలనీ అన్నారు. ఇప్పటికే బొబ్బిలి మండలం అలజంగి వద్ద ఉన్న కాలువ దగ్గర పూర్తిగా మాటిమాటికి గండీలుపడుతున్నాయన్నారు. సాగునీరు ఆ 40 వేల ఎకరాల కైనా సక్రంగా ఇవ్వలేకపోతున్న పరిస్థితి ఉందన్నారు. జంఝావతి రిజర్వాయర్ పనులు చేపట్టి నాలుగు దశాబ్దాలు గడుస్తున్న నేటికీ ప్రాజెక్టు పూర్తికాలేదన్నారు. ప్రధానంగా ఒరిస్సా తో ఉన్నసమస్య తక్షణమే డబుల్ ఇంజను సర్కార్ ఉన్ననేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్డీఏ లో భాగంగా కేంద్రంతో మాట్లాడి చొరవ తీసుకుంటే పరిష్కారం దొరికి ప్రాజెక్ట్ పనులు పూర్తికావడానికి ఇదే మంచి అవకాశంగా పేర్కొన్నారు. తాటిపూడి రిజర్వాయర్ సాగునీటి ప్రాజెక్టు అనుకున్న కాలం గడు ముగిసినప్పటికీ సెంటు భూమికి నీరు ఇవ్వడానికి తీవ్ర అభ్యంతరాలు చెబుతూనే జీవీఎంసి వారు వేల కోట్ల రూపాయలకు త్రాగునీరు అమ్ముకుంటున్న రైతులుకు రావలసిన హక్కు ఇవ్వటం లేదు సరి కదా సాగునీరుకు కూడా అనేక ఇబ్బందులు పెడుతున్నారనివివరించారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలనికలెక్టర్ ను కోరారు. ప్రాజెక్టులలో పేరుకుపోయిన మేటలను తొలగించుటకు నిపుణులతో అధ్యయన కమిటీ వేసి వారి సిఫార్సు మేరకు రిజర్వాయర్లో మేట్లను తొలగించి పూర్వ స్థితికి తీసుకురా వాలనీకోరారు. రాష్ట్రంలో కొలువుదీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులపక్షపాతిని పోలవరం నా ప్రధమ ప్రాధాన్యత అంటూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు ఇటీవల అనకాపల్లి పెండింగ్ ప్రాజెక్టును ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని సందర్శించి ఆ జిల్లాకు తక్షణమే లక్ష్య ఇరవై ఎకరాలకు సాగునీరు గాను అవసరమైన ఎనిమిది వందల కోట్ల రూపాయలు విడుదల చేస్తామన్నారనితెలిపిన సంగతితెలిసిందే. భోగాపురం ఎయిర్పోర్ట్ వద్ద మాట్లాడుతూ తారక రామ తీర్థయాంసాగర్ ప్రాజెక్టు పనులు పూర్తిచేసి విమాన ప్రయాణికుల అవసరాలు తీరుస్తానని ప్రకటించారన్నారు. అయితే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులో భాగంగా ఉన్న విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల గురించి ఏమి చేయబోతున్నారో చెప్పి ఉంటే 25 లక్షల మంది రైతులు, జిల్లాలకు చెందిన ప్రజలు సంతోషించేవారుగా పేర్కొన్నారు. కృష్ణ – గోదావరి – వంశధార నదుల అనుసంధానం అని చెప్పి మమ్మల్ని ఊరిస్తామంటే తిరుగుబాటు తప్పదని తెలియజేసుకుంటున్నాంగా అందులో పేర్కొన్నారు. కావున ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులో మా వాటా మా హక్కునీ, సాగు నిధులు కేటాయించాలనీ గ్రీవి ఎన్స్‌లో కలెక్టర్‌ను కోరారు. విజయనగరం శ్రీకాకుళం ఉభయ జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులకుకా వలసిన నిధులు మంజూరు చేయాలనికోరారు. తాటిపూడి రిజర్వాయర్లో పూడికలు, ఇసుకమేటలను తొలగించుటకు అధ్యయన కమిటీ వేసి వారి సూచన మేరకు చర్యలు చేపట్టాలనీ అందులో పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర సమస్యగా ఉన్న జంఝావతిప్రాజెక్టుసమస్యకుఒరిస్సాప్రభుత్వముతో చర్చలు జరిపే సమస్య పరిష్కరించే పనులు ప్రారంభించాలని కోటారు. తోటపల్లి ప్రాజెక్టుతో పాటు జిల్లాలో ఉన్న సాగునీటి వనరుల,కాలవాలలో కావలసిన షటర్స్ ఏర్పాటు చేయాలి, లస్కర్ల వ్యవస్థను పునరుద్ధరించాలన్నిఅంశములను (కలెక్టర్) మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకుంటున్నామనీ ఆయన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లాలరైతుల నాయకులు తాటిరాజు రాజారావు, విజ్జు పురం శ్రీనివాసరావు, రామ తోట రాజేష్, తుమ్మగంటి రామ్మోహన్, ఆగూరు శ్రీనివాసరావు, ఎం రమేష్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తప్పవు

### స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ఎన్ రాణి




**సాలూరు, జూలై 15, మేజర్‌న్యూస్:** సాలూరు ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న అంగన్వాడి కార్యకర్త బి. రాధ అక్రమ వసూళ్లకు పాల్పడుతుందని అదే ప్రాజెక్టుకు సంబంధించిన అంగన్వాడి కార్యకర్తలు మీసాల విజయలక్ష్మి, కిలారి భారతిలు చేసిన ఆరోపణలపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణికి ఫిర్యాదు చేయడంతో మంత్రి ఆదేశాల ప్రకారము పార్వతీపురం మన్యం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం ఎం రాణి సోమవారము మధ్యాహ్నం సాలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలను విచారణ జరిపారు. అనంతరము ఐసిడిఎస్ పిడి రాణి విలేకరులతో మాట్లాడుతూ సాలూరు అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో 102 మంది అంగన్వాడి కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్నారు. వారిలో ఒక ఇద్దరు అంగన్వాడి కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్త బలగ రాధ పై వచ్చేనా ఆరోపణల గూర్చి సాలూరు ఐ సి డి ఎస్ అర్బన్ ప్రాజెక్ట్ మరియు సాలూరు రూరల్ ప్రాజెక్టుల అంగన్వాడీ కార్యకర్తలను విచారణ చేయడం జరిగిందని తెలిపారు. విచారణ చేపట్టిన నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు మరియు ఐసిడిఎస్ శాఖ ఉన్నత అధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

విచారణ చేపట్టిన నివేదికపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్రమైన దర్యాప్తు జరిపి ఇరువురిలో ఎవరి తప్పని తేలితే అట్టి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. విచారణలో సాలూరు అర్బన్ ప్రాజెక్ట్ సి డి పి ఓ బి. సత్యవతి, సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు విచారణకు హాజరయ్యారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి



**మెలియాపుట్టి, జూలై 15, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. సోమవారం మెలియాపుట్టి మండలం జలకలింగపురం గ్రామములో ఎమ్మెల్యే మొక్కల నాటారు.. ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంలో 12000 మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టామన్నారు. పర్యావరణంలో చాలా మార్పులు వచ్చాయని వాటి వలన వాతావరణంలో మార్పులు వస్తున్నాయని అలాగే మనిషి మనుగడకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కుటుంబ ఆదాయాన్ని పెంపొందించే ఆదాయం ఇచ్చే మొక్కలను ఎక్కువగా నాటుకున్నట్లయితే ఆదాయం వస్తుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల టిడిపి అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

## ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు కృషి చేస్తాం

### రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జూలై 15, మేజర్‌న్యూస్:** ప్రజలకు పారదర్శక పాలన అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రభుత్వంలో శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరుతాయని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభి వృద్ధి, మత్స్య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో డీఆర్డీఏ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని ఉద్యాన పంటలకు, పశు పోషణ ప్రోత్సాహానికి వంద శాతం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భూ సంబంధిత వివాదాలపై తహసీల్దార్‌కు ఫిర్యాదులు

**రావికమతం, జూలై 15, మేజర్‌న్యూస్:** భూ సంబంధిత ఆక్రమణలపై తాసిల్దార్ రమణారావుకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం మూడు ఫిర్యాదులు అందేయి. మర్రి వలస గ్రామం లో ప్రభుత్వ భూమిలో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, ఖాళీగా ఉన్న స్థలం ఇదే గ్రామానికి చెందిన వ్యక్తులు ఆక్రమించారని తక్షణం పంచాయతీకి అప్పగించాలని సర్పంచ్ ఎలిశెట్టి జోగి పాత్రుడు ఫిర్యాదు అందజేశారు. గణికం పంచాయతీ కానడ గ్రామంలో డిపట్టగా పొందిన భూమిలో 50 సెంట్లు మేడివాడికి గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించారని గర్శికం గ్రామానికి చెందిన మహిళ ఫిర్యాదు అందజేసింది. అలాగే తట్టబంద రెవెన్యూ పరిధిలో పేదలకు అధికారికంగా పంపిణీ చేసిన 30 ఎకరాల ల్యాండ్ సీలింగ్ భూమిని అక్రమంగా జిరాయితి భూమిగా రికార్డులను తారుమారు చేసి ఇదే గ్రామానికి చెందిన దండు అప్ప నరసమ్మ, అల్లూరు వెంకట సత్యనారాయణ తదితర భూస్వాములకు అప్పగించేందుకు సిద్ధం చేశారని ఈ విషయమై సమగ్ర విచారణ నిర్వహించి నిరుపేద లబ్దిదారులు కు ల్యాండ్ సీలింగ్ భూములను అప్పగించాలని సిపిఐ మండల సమితి జి జోగిరాజు, జిల్లా కార్యదర్శి శివలంక కొండలరావులు వినతిపత్రం అందజేశారు.

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కలిసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు



**బొబ్బిలి, జూలై 15, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం తరపున గౌరవనీయులైనటువంటి వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చం నాయుడు ని వారి గ్రామంలో సోమవారం కలవడం జరిగినది. వారు శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ వీరిని కలవడం జరిగినది. ఈ సందర్భంగా వారు వ్యవసాయ అధికారుల ను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలను కూడా సమర్ధవంతంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. అలాగే వ్యవసాయ శాఖ మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా ఈ నెల 23వ తారీకు నుంచి ప్రారంభించే పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని సమర్థవంతంగా రైతులు తీసుకువెళ్లి రైతులకు మంచి సూచనలు సలహాలు కూడా అందించవలసిందిగా ఆదేశించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సంఘం కార్యదర్శి మజ్జి శ్యాంసుందర్ అధ్యక్షులు ప్రకాష్ కోశాధికారి బి శ్యామ్ కుమార్ ఉపాధ్యక్షులు మడక సూరి నాయుడు పాల్గొనడం జరిగినది.

## నూతన జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, జూలై 15, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ అంబేద్కర్ ని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ,మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు.

## నేడు పట్టణంలో శ్రీ బలభద్ర సుభద్ర సమేత జగన్నాధ స్వామి రథయాత్ర



**బొబ్బిలి, జూలై 15, మేజర్‌న్యూస్:** పట్టణం లోని కంచర వీధి లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జగన్నాధ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు ఉదయం 9:30 గంటలకు శ్రీ బలబద్రా సుభద్ర సమేత జగన్నాధ స్వామి రథయాత్ర జరుగును. కావున భక్తులు యావన్మంది జగన్నాధ రథయాత్రలో పాల్గొని సుభద్రా బలబద్ర సమేత శ్రీ జగన్నాధ స్వామిని దర్శించి తరించవలసిందిగా ఆలయ ధర్మ కర్తలు కోరుచున్నారు.